సుస్సీస్
చారుపొడి, సాంబారుపొడి
అన్నంలోని పొడినే
మీరుఎల్లప్పుడు వాడుడు
సుస్సీస్ మాన్యుఫాక్చరింగ్ కంపెనీ
గాంధినగరం, బెజవాడ

ఆంధ్రపత్రిక.

రామ్ నారాయన్
బెనర్జీ అండ్ సన్
మీ ఆర్డర్లను నిర్వహించుటకు
వేచి యున్నాము. షుగర్ కేన్
మిల్లు, కాస్టర్ ఆయిల్ ప్రెస్,
రైస్ క్లీనింగ్, కంప్లీటు.
పోరులో స్పెషలిస్టులు.
సోల్ ప్రొప్రయిటరు
Madan Mohan Banerjee,
Ram Narain Banerjee & Son
P O Howrah Bengal

The Andhra Patrika, Madras. } Regd. No 1118. Vol 32. FRIDAY. 13th July, 1945. No. 87. వెల ఒకఅణా. { Founder : K. Nageswara Rao.

316277

'సిమ్లా సభ భగ్నమైనది'

గాంధిజీకి వేవెల్ నివేదన

పార్టీలమధ్య అంగీకారం కుదరకపోవడమే కారణం

వైస్రాయి నామినేషన్‌లను లీగ్ అధ్యక్షులు నిరాకరించారు

["ఆంధ్రపత్రిక" విలేఖరి]

సిమ్లా, జూలై 12: సిమ్లాసభ భగ్నమైంది అని లార్డ్ వేవెల్ నిన్నసాయంకాలం మహాత్మాగాంధిజీకి చెప్పి వేసినారని తెలుస్తున్నది.

కార్యవర్గంలో ముస్లింసభ్యుల జాబితాను లార్డు వేవెల్ నిన్న జిన్నాగారికి చూపించారు. జిన్నాగారు జాబితాను అంగీకరించనన్నారు.

పార్టీలమధ్య అంగీకారం కుదరనందున ఒకపక్షం పూర్తిగా వ్యతిరేకించినందున సభ భగ్నమైనట్లే భావించవలెనని వైస్రాయిగాంధిజీకి తెలిపినారు.

సిమ్లావర్గాల్లో నిరాశాభావం

కాంగ్రెస్ ముస్లింకు స్థానంలేని జాబితాను వేవెల్ తయారుచేశాడా?

లీగ్ తరఫున జిన్నా ఆఖరుమాట చెప్పివేశాడట

సిమ్లా, జులై 11: కొత్త కార్యవర్గానికి తాను తయారుచేసిన తాత్కాలిక పేర్ల జాబితాను ఒకదాన్ని వైస్రాయి లార్డ్ వేవెల్ ఈరోజు జనాబ్ జిన్నాకు చూపించాడని, జిన్నా దాన్ని నిరాకరించాడనీ తెలుస్తున్నట్లు ఇండియన్ అసోసియేటెడ్ ప్రెస్ రాజకీయవిలేఖరి వ్రాస్తున్నాడు - జిన్నా అవలంబించిన ఈ వైఖరి ఫలితంగా సిమ్లా సమావేశాన్ని నిరాశాభావం ఆవరించినట్లు కూడా ఈ విలేఖరే తెలియజేస్తున్నాడు

లార్డ్ వేవెల్ జనాబ్ జిన్నాకు సూచించిన పేర్లజాబితాలో నల్గురు కాంగ్రెస్ హిందువులు, నల్గురు లీగ్ సభ్యులు, ఒక కాంగ్రెసేతర హిందువు యూనియనిస్టుపార్టీ ముస్లింసభ్యుడు ఒకడు, ఒక సిక్కు, ఒక ఇండియన్ క్రిస్టియన్, ఒక షెడ్యూల్డ్ తరగతుల సభ్యుడు మొత్తం 13 మంది వున్నట్లు తెలుస్తున్నది

కొత్తకార్యవర్గంలో ముస్లిం సభ్యులం దరూ లీగ్‌కు చెందినవారె వుండాలనే పంతంతో జిన్నా ఈ జాబితాను తోసి రాజన్నట్లు తెలుస్తున్నది

జిన్నా వైస్రాయితో ఈరోజు 15 నిమిషాలసేపు మాత్రమే సంభాషించాడు ఈ సంభాషణలో లీగ్ అధ్యక్షుడు వైస్రాయికి లీగ్ తరఫున చెప్పవలసిన ఆఖరు మాటను చెప్పివేసినట్లు తెలుస్తున్నది

కాంగ్రెస్‌వర్గాలలో నిరుత్సాహం

వైస్రాయీ, మహాత్మునికి మధ్య 55 నిమిషాలసేపు సమాలోచన జరిగింది ఈ 55 నిమిషాల సమాలోచనలో వీరుదయుడా ఏమిచర్చించుకొన్నారు అనుగురించి సంప్రదించిందీ తెలియరాలేదు మొత్తంమీద కాంగ్రెస్ వర్గాలలో నిస్పృహతరహా కనిపించిన ఉత్సాహం మాత్రం కనిపించడం లేదు.

"మంజిల్ అబీదూర్ హై" ఆజాద్ అభిభాషణ

మహాత్ముడు వైస్రాయితో సంప్రతించి తిరిగి వచ్చినవెంటనే రాష్ట్రపతి మౌలానా అబుల్ కలాం ఆజాద్ గాంధితో దాదాపు ఒక గంటసేపు సంప్రతించారు ఈ సంప్రదింపులు అనంతరం ఆజాద్‌ను ప్రశ్నించగా, "మంజిల్ అభీ దూర్ హై" అని సమాధానం చెప్పారు "గమ్యస్థానం ఇంకా దూరంగానే వున్నది" అని దీనికి అర్థం మరోసారి బిల్లు మంత్రి తో చర్చించి తిరిగి ఆజాద్ పెండలా ఎత్రిమించారు పి మీరు ఉపన్యాసాన్ని అంగీకరించి రాండికో వైస్రాయి ఖిందు కు నెహ్రూ మేమానిపేడు రాండి పెట్ నెహ్రూ ఇలా మాట్లాడి వేయడానికి, సిమ్లా సమావేశ వైఫల్యానికి ఏవిధమైన సంబంధం వున్నదా అనే ప్రశ్నకు సమాధానం లేదు

కార్యవసానంగా తానేమి చేయవలసినదీ వైస్రాయి ఇంకా నిర్ణయించుకోలేదని కాంగ్రెస్‌వర్గాలలో విచారించగా తెలుస్తున్నది

బ్రిటిష్ ప్రభుత్వంవారి జోహుకుముల కోసం లార్డ్ వేవెల్ ఇప్పటికీ నిరీక్షిస్తున్నట్లు కొన్ని సూచనలు కనిపిస్తున్నవి ఇదివరలో మాటఇచ్చిన ప్రకారం కార్యవర్గసభ్యులజాబితాను పర్యవసానంగా తేల్చడానికి పూర్వం వైస్రాయి వేవెల్ పార్టీ నాయకులతో సమాలోచనప్రారంభించాడు

రాష్ట్రపతి మౌలానా అబుల్ కలామ్ ఆజాద్‌తోనూ, పంజాబు ప్రధాని మాలిక్ ఖిజర్ హయాత్ ఖాన్‌తోను, సంప్రతించిన మీదట వైస్రాయి డాక్టర్ బెనర్జీ రావుబహదూర్ శివరాజ్ గారినీ, మాస్టర్ తారాసింగ్ గారినీ, ఇతర పార్టీ నాయకులను పిలిపించుకోవచ్చు

(2 వ పేజీ చూడుడు)

నిన్న మూడుగంటలకు జిన్నాగారితోనూ, 4-30 కు గాంధిజీతోనూ, నేడు మధ్యాహ్నం ఆజాద్‌తోను వేవెల్ పరిస్థితులను చర్చించినారు

జిన్నా బీష్మిస్తే వేవెలుప్లాను వ్యర్థమే నా?

(ఆంధ్రపత్రిక ప్రత్యేక విలేఖరి)

సిమ్లా, జూలై 10 వేవెలు సూటిగా మాట్లాడుతాడు. కర్తవ్య మేమిటో ఆలోచించి క్రియనుక్కడ నెస్పుతాడు. అందువల్ల వేవెలుతో జిన్నాగారి ఆట సాగలేదు. మహమ్మదీయులకు తన కార్యవర్గంలో 5 స్థానములు యివ్వబడునని వేవెలు ముందుగానే చెప్పాడు. అందుకు తగిన అయిదుగురు మహమ్మదీయులపేర్లను జాబితావ్రాసి పంపవలసినదని జిన్నాను వేవెలు అడిగినాడు కాని, అయిదుగురు మహమ్మదీయులను ముస్లింలీగులోనివారినే నియమించుటకు వేవెల్ అంగీకరించుట లేదు. కనుక జిన్నాగారు 5 గురు ముస్లిం లీగు ప్రముఖుల పేర్లను వ్రాసి యిచ్చినందువల్ల లాభంలేదు ముగ్గురు ముస్లింలీగు ప్రముఖులనే వైస్రాయి నియమించేటట్లుగా ఉన్నాడు. కనుక ముగ్గురు ముస్లింలీగు ప్రముఖులనే జిన్నా పేర్కొనవలసి యుండును కాని, ఆ విధంగా ముస్లింలీగు తరఫున ముగ్గురు మాత్రమే వైస్రాయి కార్యవర్గంలో (మొత్తం 15 మంది సభ్యులలో) ఉండే యెడల ముస్లింలీగుకు ప్రాతినిధ్యం చాలా తక్కువగిలదు అదిన్నీగాక మహమ్మదీయులందరి తరఫున మాట్లాడగల్గినది తన ముస్లింలీగు తప్ప మరొక సంస్థ ఏదున్నీ లేదని జిన్నాగారి వాదన ముస్లింలీగు తరఫున వారుగాక తక్కిన మహమ్మదీయులు కూడా వైస్రాయి కార్యవర్గంలో ఉండుటకు సమ్మతించే యెడల జిన్నాగారు తన వాదనను గానీ నిలబెట్టుకొనుట యుగుదు

నిన్న రాత్రి సిమ్లాలోని ముస్లింగను వారు జిన్నాగారికి సన్మానంచేశారు ఆసమయం

(2-వ పేజీ చూడుడు)

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం

వైస్రాయితో ఆజాద్ సమాలోచనపై చర్చ

(ఆంధ్రపత్రికా విలేఖరి)

సిమ్లా, జూలై 12 'మనోర్ విల్లా'లో కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం 4-30 గంటలకు ప్రారంభమైంది సభ్యులందరూ హాజరైనారు. వైస్రాయికీ తనకూ జరిగిన సంభాషణను గురించి మౌలానా ఆజాద్ సభ్యులకు తెలియజేశాడు

మౌలానా ఆజాద్, గోవిందవల్లభ పంత్ ఉభయులూ కలిసి రాజప్రతినిధి భవనంనుంచీ సాయంత్రం 4 గంటలకు బయలుదేరారు. ఆజాద్ వైస్రాయితో ఒక గంటసేపు సంభాషించాడన్నమాట.

ఆజాద్, పంత్ ఇద్దరూ వైస్రాయి భవనంనుంచి సరాసరిగా "మనోర్ విల్లా"లో వున్న మహాత్ముని వద్దకు వెళ్లారు

జిన్నా వేవెల్ భాషణ

ఏడునిమిషాల పర్యంతమే

"మొన్నటిదినం మీకు పంపిన జవాబుకు మించి నేను ఇప్పుడు చెప్పకలిగింది ఏమీ లేదు" అని జిన్నా గారు నిన్న వేవెల్‌కు నివేదించినారు

జిన్నా-వేవెల్ సమావేశం 7 నిమిషాల కంటే ఎక్కువ జరిగిందా? 8-20 కల్లా జిన్నాగారు బంగ్లాలకు తిరిగి వచ్చారు. ముస్లింసభ్యుల సంఖ్యను లీగు సూచించుకుంటుందని నమ్మించాలని జిన్నాగారు ఎన్నోసారి స్పష్టంగా వేవెల్‌కు చెప్పినారు ఇందువల్ల సిమ్లాలో నిస్పృహ మరీ ఎక్కువైంది

జిన్నాకు వేవెల్ తన జాబితాను చూపించాడు అదీ ముస్లింలకు సంబంధించినంత వరకు కాంగ్రెసుముస్లింలందరికీ లీగు ప్రతినిధి సంస్థ అని అంగీకరింపజాలనదీ, లీగు సూచించినవారినే అంగీకరించి తన పట్టును సడలుకోజాలనీ వేవెలు జిన్నాకు లచ్చిరంగా చెప్పినాడు

జిన్నాగారు లీగు నిర్ణయాన్ని స్పష్టం చేసి ఆ నిర్ణయాన్ని వారి చర్చలు లేదన్నారు వేవెలు సూచనలకు రెండింటినీ జిన్నాగారు నిరాకరించినారు.

అనంతరం వేవెల్ గాంధిజీని కలుసుకున్నప్పుడు, జిన్నాగారి సమాధానాన్ని తెలియచేస్తూ, సిమ్లా సభ విఫలమైనదని తాను భావిస్తున్నట్లు తెలియచేసినారు అన్ని పక్షాల మధ్యా అంగీకారం కుదరకపోవడమే ప్రధాన విషయం కనుక అలాంటిది యిప్పుడు లభించలేదనీ కనుక సభ భగ్నమైనదనీ వేవెల్

గాంధిజీకి స్పష్టంగా చెప్పారు

14 వ తేదీన సమావేశమైనప్పుడు తన పక్షాన్ని ఎందుకు అనులు జరుపలేకపోయిందీ, సభ ఎందుకు భగ్నమైందీ వివరిస్తూ ప్రసంగిస్తారు

నిన్న మధ్యాహ్నం లీగ్ కమిటీ సమావేశంలో జిన్నాగారు తనకూ వైస్రాయికీ జరిగిన సంభాషణలను వివరించినారు. సమావేశం కొద్దిసేపే జరిగింది సభ్యులు ఉత్సాహంతో, వికసించిన ముఖాలతో బయటకు వచ్చారు.

వైస్రాయితో గంటసేపు గాంధిజీ చర్చ

కార్యవర్గసభ్యులతో వెంటనే సమాలోచన

సిమ్లా, జూలై 11 మహాత్మాగాంధి లార్డ్ వేవెల్‌తో సమాలోచన నిమిత్తం రాజప్రతినిధి భవనానికి వైస్రాయిగారులో సాయంత్రం 4-25 గంటలకు చేరాడు సమాలోచనానంతరం గాంధిజీ రాజప్రతినిధి భవనంనుంచి 5-30 గంటలకు బయలుదేరాడు అంటే వైస్రాయితో మహాత్ముని సంభాషణ దాదాపు గంటసేపు జరిగిందన్న మాట

వైస్రాయి వేవెల్ ఈరోజు (జూలై 11) మొత్తంమీద ఇద్దరు ప్రముఖులతో రాజకీయ సంభాషణలు జరిపాడు. వీరిలో మొదటివ్యక్తి జనాబ్ జిన్నా, రెండవవ్యక్తి మహాత్ముడు. జనాబ్ జిన్నా ఇంటర్‌వ్యూ 15 నిమిషాలసేపు మాత్రమే జరిగింది, మహాత్మాగాంధి ఇంటర్‌వ్యూ సరిగా 55 నిమిషాలసేపు జరిగింది.

రాజప్రతినిధి భవన సింహద్వారంవద్ద అనేకమంది పత్రికావిలేఖరులు, ఫోటోగ్రాఫర్లు వెచివున్నందువల్ల. గాంధిజి దొడ్డిదారిన నిర్గమించి, వారందరికీ ఆశాభంగం కలిగించాడు.

మహాత్ముడు తన వసతిగృహమైన "మనోర్ విల్లా"కు తిరిగివచ్చేసరికి సాయంత్రం 5.40 గంటలైంది

కాంగ్రెస్ పెద్దల సమాలోచన

తిరిగివచ్చిన తక్షణమే గాంధిజీ, సర్దార్ పటేల్, ఆచార్య కృపలానీ, గారులతో సమాలోచన ప్రారంభించాడు "ఆరమ్మ డెల్"లోవున్న మౌలానా ఆజాద్‌తో టెలిఫోనుమీద మాట్లాడడంకూడా జరిగింది

తర్వాత మౌలానా ఆజాద్, పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, పండిట్ గోవిందవల్లభ పంత్, ఆచార్య కృపాలానీ, సర్దార్ పటేల్ అసఫాలీగారలందరూ కలసి మహాత్మునితో సంభాషించారు

వర్కింగ్ కమిటీ సభ

కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సమావేశం 12 వ తేదీ అర్ధరాత్రి 2 గంటలకు జరుగుతుందని ఇదివరలో ప్రకటించారు ఈ సమావేశం "మనోహర్ విల్లా"లో సాయంత్రం 4-30 గంటలకు జరుగుతుంది

బ్రిటిష్ ఎన్నికలలో కార్మికపక్షానికే గెలుపు

నూరు కొత్త స్థానాలు లభిస్తాయని నమ్మకం

లండన్ జులై 11 ఈ ఎన్నికలలో తమకు నూరు కొత్త స్థానాలు లభిస్తాయని కార్మిక పక్షం ప్రధాన కార్యాలయంలో గట్టిగా నమ్ముతున్నారు

కన్సర్వేటివ్‌లు అంచనాలు ఏమీవేయకుండా మౌనం వహించి ఊరుకొన్నారు.

చర్చిల్ కొడుకు రాండోల్ఫ్ చర్చిల్ యిటీవల ఒకచోట మాట్లాడుతూ, కొత్త పార్లమెంటులో ప్రభుత్వానికి 50 లేక 60 ఓట్లు మెజారిటీ ఉంటుందన్నాడు. దీన్ని బట్టి దేశమంతా ఎడమపక్షంవైపుకే మొగ్గుతుందని టోరీపార్టీ అనుకొంటున్నట్లు భావించవచ్చు

కిందటి గురువారంనాడు పోలింగ్ ప్రారంభమైనప్పటినుంచీ రాజకీయపరిశీలకులందరూ ఈ ఎన్నికలలో ఫలితాలను గురించి ఎవరూ ఊహించడానికి వీల్లులేదంటున్నారు జనాభా ఒకచోటనుంచి ఇంకోచోటకు మారడం, అనుభవం కల కాన్వాసర్లు లేకపోవడం, సైనికుల రాజకీయధోరణి ఎట్లా ఉందో తెలియకపోవడం ఇందుకు కారణాలంటున్నారు.

ఏమైనా, లేపటిపోలింగునుబట్టే భవిష్యత్ప్రభుత్వం ఏదౌతుందో తేలుతుందంటున్నారు

సిమ్లా సభ భగ్నమైతే

పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ వివరణ

సిమ్లా, జులై 11 'కాంగ్రెస్ వేవెల్ పథకమును ఇదివరకే అంగీకరించినది. ఆ పథకమును అనుసరించి ఏర్పడనున్న తాత్కాలిక ప్రభుత్వములో, ప్రస్తుతం లీగ్ కలసి రాకపోయినా పనిచేయుటకు కాంగ్రెస్ సిద్ధంగా ఉన్నది. కాని ముస్లింలీగ్ ఎప్పుడు సిద్ధపడితే అప్పుడు ప్రభుత్వంలో కలియడానికి మాత్రం అవకాశం ఉండాలని కాంగ్రెస్ కోరుకుంది" అని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ పత్రికావిలేఖరులతో ప్రసంగిస్తూ చెప్పినారు

"వ్యవహారం పూర్తిగా మాచేతుల్లో లేదు ఇంకా అనేక ఇరకాటములూ ఇందులో చేరి ఉన్నవి అలాంటి పక్షములలో బ్రిటిషు ప్రభుత్వం ఒకటి లీగ్ ప్రభుత్వంలో చేరదల్చుకోకపోతే అది కేవలం తాత్కాలికమైనదే అనీ, తరువాత మనస్సు మార్చుకొని చేరవచ్చునని మేము ఆశిస్తున్నాము" అని వివరించినారు

ప్రస్తుతం, ఈ సిమ్లా సభ భగ్నమైతే, కాంగ్రెస్ కార్యక్రమం ఏమిటి అన్న ప్రశ్నకు పండిట్ నెహ్రూ ఇలా చెప్పారు.

"అలాంటి ప్రశ్నలకు నేను జవాబు చెప్పలేను ఎంచేతనంటే అలాంటి పద్ధతి సరియైనది కాదు అసలు అలా నిందనే నా ఉద్దేశ్యం కంటే ఎలాగు వైస్రాయే మీటింగు అనే పేరుతో అన్నిస్తూ ఇలాంటి ఎంచేత [illegible] చేయండి"

"అందరితోనూ కలసి పనిచేయాలని కాంగ్రెస్ కోరుకుంటుంది కనుక లీగ్ కూడా చేరాలని అంటున్నాము. ప్రస్తుత పరిస్థితులలో భారతదేశ్యోదయమునకు అందరూ కలసి పనిచేయాలి"

తన స్వంత కార్యక్రమంగురించి పండిట్ నెహ్రూ ఇలా అన్నారు త్వరలో అమెరికా వెళ్లగలనని ఆశిస్తున్నాను కాని అదంతా ఈ దేశంలోని పరిస్థితులపై ఆధారపడి ఉంటుందన్నారు.

ఇండియా అమెరికాలలోని ప్రజలు ఒకరి గొవాలను ఒకరు తెలుసుకుంటూ ఉండాలనీ, విదేశాంశ సంబంధాలలో ఇది చాలా ముఖ్యమనీ కూడా నెహ్రూ అన్నారు.

"ప్రస్తుత ప్రపంచంలో గమనీయమైన దేశాలు రష్యా, అమెరికాలే. ముందు ముందు ఏమిజరిగినా ఆయారికి ప్రజాభిప్రాయమే బలమై విధాన నిర్ణయాలపై నిర్ణయం చేసుంది. కనుక ఆదేశాలలోని ప్రజాభిప్రాయాన్ని తెలుసుకోవాలి"

పూనా ఒడంబడికవల్ల ఏమి జరిగినా అందుకు అంబేద్కరే అధిక బాధ్యుడు

శ్రీ బి. ఎస్. మూర్తి సమాధానం

న్యూఢిల్లీ, జులై 11 మహాత్మా గాంధి, కాంగ్రెస్ హరిజనసేవక సంఘాలు గురించి డాక్టరు అంబేద్కర్ ఆడిపోసినదంతా అసత్యం ప్రచారపు సరుకుకనని హరిజన నాయకుడు, మాజీ పార్లమెంటు కార్యదర్శి శ్రీ బి ఎస్ మూర్తి గారు ఒక ప్రకటన చేశారు

1937 ఎన్నికల్లో కాంగ్రెస్ వహించిన స్థానాలలో నూరింట ఎనభై రెండింటిని గెల్చుకొన్నదని రాయి తిరుగులేకుండా చెప్పగలరని, కాంగ్రెసేతర షెడ్యూల్డ్ జాతుల అభ్యర్థులకు దక్కిన 12 స్థానాలైనా కి. శ్రీ ఎం సి రాజా స్వామి సహజానంద మొదలైనవారిని చూచి కాంగ్రెసు దయతో వదలిపెట్టగలదనీ శ్రీ మూర్తిగారన్నారు

ఈనాడు అంబేద్కర్ 'శుద్ధ కత్తిలా' గా ఉన్న రావుబహదూర్ శివరాజ్ ఆ ఎన్నికలలో జస్టిస్ పక్షం తరఫున నిలిచిన ప్రత్యర్థి అయిన కాంగ్రెస్ అభ్యర్థి 10,905 ఓట్లు పొందగా తాను 10,615 ఓట్లు మాత్రమే పొందాడన్నది అంబేద్కర్ తెలుసుకోవాలని శ్రీ మూర్తిగారన్నారు

పూనా ఒడంబడికకు అంబేద్కర్ కూడా బాధ్యుడేనని, ఆ ఒడంబడికవల్ల హరిజనులకు నష్టం కలిగితే అందుకు అంబేద్కరే అధికంగా బాధ్యుడనీ, అంబేద్కరూ, ఆయన యుద్ధానూ ఆత్మ విశ్వాసంతో హిందువులతో సహకారం నెరపినట్లయితే ఆ ఒడంబడిక ప్రకారం హరిజనుల హక్కులపట్టా అయి పోయేదనీ కూడా శ్రీ మూర్తిగారన్నారు.

హరిజన సేవక సంఘం విషయమై అంబేద్కర్ ఆక్షేపించినట్లు ఖండిస్తూ ఆ సంఘానికి రాజకీయాలతో పనే లేదనీ, హిందూ ఆధిపత్యం కోసం ఆ సంస్థ దుష్ప్రచారం చేస్తోందనడం అబద్ధమనీ శ్రీ మూర్తిగారు అన్నారు తర్వాత వారు అంబేద్కర్‌కు కొన్నివ ప్రశ్నలు వేశారు. అంబేద్కర్ వైస్రాయ్ కార్యవర్గంలోకైనా హరిజనుల మేలుకొరకు చేసినదేమిటి తన అనుచరులకు కొందరికి ఉద్యోగాలు ఇప్పించి, హరిజనులు ఉన్నత విద్యల నభ్యసించేందుకని స్కాలర్షిప్పులకు ముప్పది లక్షల రూపాయలను ఏర్పాటు చేయించడం ఇదేనా తనజాతికి గాను చేయవలసిన పని అనుకొన్న పెద్ద మనిషిదా అస్పృశ్యతను పాటించరాదని ఒక శాసనం ఎందుకు చేయించలేదు? అస్పృశ్యులకు తాను నాయకుడు చెప్పినట్లు వింటారని ఏదీ?

'కాంగ్రెస్‌లోఉన్న నేనూ, నాతోటి వారూ మాజాతిని సాంఘికంగా, మతపరంగా, ఆర్థికంగా పైనూ ఆధిపత్యాన్నుంచి తప్పించాలన్న నిశ్చయంలో ఎవరికీ తీసిపోయేవారు అంబేద్కర్‌కు తెలుపుతున్నాను హిందువులకూ, కాంగ్రెస్‌కూ మేము అంధానుసారులమని అనడంవల్ల అంబేద్కర్‌కు ఏమీ మేలు చేకూర్చలేని కూడా చెప్పుచున్నాను.' అని కూడా శ్రీ మూర్తిగారన్నారు

హరిజనులకు బ్రిటిష్ ప్రభుత్వపు దానధర్మాలు

వాటికై యాచించటం అంబేద్కర్‌గారికి హీనమనిపించరాదనిరంగా

నీలగిరులు, జులై 12 పద్మనాభరావు నాయకత్వంలో హరిజన ఎలియ ప్రారంభోత్సవం ఈ ఉదయం బి యస్ మూర్తిగారు చేశారు ప్రారంభ సభాధ్యక్షత వహిస్తూ ఆచార్య రంగాగారు అంబేద్కరుగారిని విమర్శించారు గాంధీజీపై వేసిన నిందలన్నీ అంతర్జాతీయ నిష్పాక్షిక విచారణా సంఘము ఎదుట రుజువుచేయవలసినదని అంబేద్కరుగారు నిర్దేశిస్తూ మాట్లాడారు అంబేద్కరు సంగతులన్నీ వివరించకొన్ని మరుగుపరిచారని గాంధీగారు గ్రీటనతో పేరిన అంబేద్కరు కన్న మెరుగైన ప్రాతినిధ్యం హరిజనులకు లభించి పాట్టవల్ల సాధించిపెట్టారు.

నీహారు, మద్రాసు మున్నగు రాష్ట్రాలలో హరిజన ప్రతినిధులు మంత్రి పదవులలో ఉండి రాజ్యంచేశారు అంబేద్కర్ బ్రిటిష్‌వారితోకాక భారత స్వాతంత్ర్యాన్ని జాగుచేస్తూ వర్గిల్లుతున్నారు హరిజనులకు నిజంగా ఉపకారి గాందీగారు అంబేద్కరు ఇతర హరిజన సేవకులతో జేగి హరిజనసేవ చేస్తే మంచిది హరిజన సేవకసంఘం హరిజనులకు అవమానకరమనే అంబేద్కరుగారికి బ్రిటిష్ ప్రభుత్వం నుంచి ఇప్పించే దానధర్మాలు యింత మాత్రం హీనంగా తోచినట్లేదు అని రంగాగారు నెల్లడించారు

పేరు గాంచిన నవీన ముత్యములు

విలువబట్టి పేరొందిన చక్కని ఆభరణము



ఆనేకమంది యింటిలో చిక్కిరి ప్రీతిగా వాడబడుచుండుటచేత అందరిచే యీ సొగసైన ఆభరణమునకు యెక్కువ ప్రశంస వుండబోదు మా స్టాలులో మీరు నచ్చే లంబమైన ముత్యాల వరుసలు విలువ మీరు తప్పక వచ్చి మా ప్రదర్శన గదులను చూడవలెనని కోరుచున్నాము. పోస్టు ద్వారా వచ్చు ఆర్డరులు వెంటనే గమనింపబడును

బాపాలాల్ అండ్ కో.,
పేరొందిన నగల వర్తకులు,
మద్రాసు.

గంటల పంచాంగం

పార్థివ సం॥ ఆషాఢ శు॥ చవితి 1945 సం॥ జూలై 13 శుక్రవారం

శు॥ ఉ సా 7-15 మఖ ప 8-28 వర్జ్యం రా 10-52 మొ 12-35 కు.

శు॥ పంచమి జూలై 14 శనివారం

శ॥ పం రా 8-20 పూర్వా సా 4-59 వర్జ్యం రా 12-47 మొ 2-31 కు.

ఆంధ్రపత్రిక

పార్థివ సం॥ ఆషాఢ శు॥ చవితి శుక్రవారము

గ్రామాభ్యుదయం

భారతదేశమున బ్రిటిషుప్రభుత్వవిధానము అమలుజరిగి దేశీయ ఆర్థిక సంచలనము అంతా కొన్ని ప్రధాన నగరములలోనే కేంద్రీకరణం కావడముతో భారతఆర్థిక వ్యవస్థ పూర్తిగా తారుమారై పోయినది. సంతృప్తిచెంది దాదాపు స్వయం పోషకముగా నున్న గ్రామాలు, దారిద్ర్యమునకూ, నిరంతర అంతఃకలహములకూ నిలయములైనవి. ఉత్పత్తి సాధనములు క్రమముగా మామూటు ప్రజలచేతులనుంచి తప్పిపోయి ఉన్నతవర్గముల పరమైనవి. ఆపరిణామ ఫలితములనే నేటికినీ గ్రామస్థులు అనుభవించుచున్నారు.

భారతదేశము ప్రాచీన ప్రాభవమును తిరిగి పొందవలెనన్న, భారత ఆర్థికవ్యవస్థ స్థిరముగ నేర్పడి, ప్రజల దైనందిన అవసరములకు కొరతలేక దేశమున శారీరక సౌభాగ్యములు ఏర్పడవలెనన్న భారతగ్రామములు పూర్తిగా కొత్తపద్ధతులపై తిరిగి ఏర్పడవలెనని ప్రజానాయకులే గాక ప్రభుత్వోద్యోగులున్నూ అంగీకరించుచున్నారు.

రెండుదశాబ్దములుగ గాంధిజీ భారతగ్రామముల పునరుద్ధరణపై తదేకదీక్షతో పనిచేయుచూ వచ్చినారు. అఖిలభారత చరఖా సంఘము, అఖిలభారత గ్రామపరిశ్రమల సంఘము, గ్రామ సౌభాగ్య సంఘమును ఏర్పాటు చేసి విద్యావంతుల దృష్టిని గ్రామాలవైపు మరల్చుటమే గాక, గ్రామస్థులలో నూతన చైతన్యమును కలిగించినారు. ఏ అధికారసంస్థగాని సంఘటిత పరుపజాలని విధముగ గాంధిజీ ప్రజాశక్తిని గ్రామాభ్యుదయమునకు సంఘటితపరచినారు. ముందుగ ప్రజల విశ్వాసమును చూరగొనగలిగినందువలనే గాంధిజీ కృషి ఫలించినది. ఏ సంఘమైననూ, అధికారుల అధ్వర్యమునగాని అనధికారుల అధ్వర్యమునగాని, గ్రామాలలో పనిచేయగూలే అంటే, ప్రజాదరణమును ముందు పొందకలిగి ఉండాలి.

గ్రామాల అభివృద్ధికి కృషి చేయడానికి, ప్రజలలో స్వయం సహాయ శక్తిని కలిగించడానికి, ప్రభుత్వం తలపెట్టే విధ అభివృద్ధి కార్యక్రమములు ప్రజలు వినియోగించుకునే లాగా చేయడానికి, వివిధజిల్లాలకు సంబంధించిన ఆర్థికాభివృద్ధి కార్యక్రమముల సమన్వయించుటకు మద్రాసుప్రభుత్వమువారు ఒక కొత్తసంఘమును ఏర్పాటుచేయడానికి సంకల్పించి ఉన్నారు. ఈ మంగళవారం జరిగిన యుద్ధానంతర పునర్నిర్మాణ సంఘం సమావేశములో ఇందుకు సంబంధించిన స్కీమును నరిస్తూ డిక్సన్‌గారు తెల్పినవిషయములను పరిశీలించిన ఈ కొత్తసంఘము వల్ల చిన్నమెత్తు అభివృద్ధిఅయినా గ్రామాలలో జరుగగలదను ఆశ కలుగుటలేదు.

అనధికారసభ్యులు లక్ష్మణస్వామి మొదలియార్, రత్నసభాపతి మొదలియార్, పాములపాటి వెంకటకృష్ణయ్య చౌదరి ప్రభృతులు వెలిబుచ్చిన సందేహములు సబబుగా లేవనిగాని. సహేతుకము కావనిగాని త్రోసివేయడానికి వీలులేదు. లక్ష్మణస్వామి మొదలియార్‌గా రన్నట్లు ప్రస్తుతము గ్రామాలకు ముఖ్యముగా కావలసింది, పుష్టికరమైన ఆహారపదార్థములు, వాసయోగ్యమైన నివాసములు, పరిశుభ్రమైన వీధులు. ఇవిలేనిది, వ్యాయామక్రీడా సౌకర్యములుగాని, వినోద విలాసశాలలుగాని, చేయకలిగినది ఏమీలేదు. ప్రధానసమస్యలనుండి, దైనందిన అవసరములనుంచి, ప్రస్తుత దారిద్ర్యమునుండి ప్రజల దృష్టిని మార్చుటకు మాత్రమే ఇవి ఉపయోగపడగలదు. ప్రభుత్వ ఉద్దేశ్యమూ అంతకుమించి ఉన్నదని విశ్వసింప వీలులేదు.

ఇప్పటివరకూ పన్నులనువసూలు చేయుట, "లా అండ్ ఆర్డర్"ను నెలకొల్పుటే ప్రభుత్వ ప్రధాన విధిగా నున్నదని గవర్నరునలహాదారులు శ్రీ వెంకటరామమూర్తిగారు తెలిపియున్నారు ప్రభుత్వతాబేదారులు ఎల్లప్పుడు తమవిధి ఈ రెంటికి సంబంధించినదేనని భావించుచూ ప్రవర్తించుచున్నారు అధికారులంటే అసహ్యం ఉన్నా వారి అధికారం అంటే ప్రజలకు భయం ఉండవచ్చును. కాని భయంవల్ల ప్రజల సహకారమును పొంద జాలరు ప్రజాసహకారము లేనిది ఏ పథకమూ, ఏ పునర్నిర్మాణ కార్యక్రమమూ ఫలప్రదం కాదని కేంద్ర ప్రభుత్వ ప్లానింగ్ సభ్యులు సర్ దలాల్‌గారు స్పష్టముగా ప్రకటించి యుండిరి.

సంఘనిర్మాణ విధానమును డిక్సన్‌గారు వివరించిన తరువాత సంఘప్రయోజనము మరింత సందేహాస్పదమైనది ప్రభుత్వ అధికారుల కనుసన్నలలో మెలగే అనధికారులకే, నేటి జిల్లా ఆహార సంఘములలో మాదిరి, ఈ సంఘములందు సభ్యత్వముండగలదు నేషనల్ వార్ ఫ్రంటును రద్దుచేసి గ్రామప్రచార సంఘమునుంచి ఏర్పాటుచేసినారు. నేషనల్ వార్ ఫ్రంటులో పనిచేసిన వారందరికీ తిరిగి ఇందులో ఉద్యోగాల నిచ్చినారు ఆసందర్భములలో యుద్ధావసరముల ననుసరించి రేషన్యాశాఖలో నియమింపబడిన కొత్తఉద్యోగులందరికీ ఉద్యోగముల కల్పించుటకే ఈ శాఖ ఏర్పడినదనుటకు సందేహములేదు. ఈ ఉద్యోగులు ఎవ్వరికీ ప్రజాసంపర్కములేదు వీరి ప్రచారము కేవలము అరణ్యరోదనమే కాగలదు.

మద్రాసుప్రభుత్వము వాస్తవంగా గ్రామాల అభివృద్ధిని కాంక్షించినట్లయితే ఇలాంటి చిల్లర మల్లర కార్యక్రమముల పైప్రజల డబ్బును దుబారా చేయడంకంటే నిర్మాణాత్మకమైన పథకమును అనుసరించి, పాశ్చాత్యక్రమముల ప్రశంసల పైతం పొందిన, ప్రాచీన గ్రామపంచాయితీల పునరుద్ధరించుట మంచిది.

అసలు ప్రస్తుత ప్రభుత్వం ఏమి చేసినా ప్రజాసహకారము అభిలషించు గవర్నరు ఆరు సంవత్సరములలో అటు కేంద్రప్రభుత్వము, ఇటు రాష్ట్రప్రభుత్వమూ అనుసరించిన ఎడతెగని పద్ధతులవల్ల ప్రజలకు మరీ దూరమైపోయినారు. ఈ అగాధమును అధిగమించవలెనంటే ప్రభుత్వము ప్రజల జీవితప్రమాణమును వృద్ధిచేసి, గ్రామాల అన్ని విధాలా ఆరోగ్యప్రదమై శాంతి సౌఖ్యములతో తులతూగునట్లు చేయాలి. అందుకు గాంధేయ ప్రణాళిక తప్ప వేరు శరణ్యంలేదు భారత గ్రామాల అవసరములో, క్షణం జరుగవలసిన సంస్కరణలు గాంధిజీకి తెలిసినంతగా మరొకరికి తెలియవు.

అధికారుల గ్రామప్రచారకసంఘములుగాని, గ్రామాభివృద్ధి సంఘాలుగాని ఈ పనుల సాధించలేవు స్వశక్తి నెరుగక కొండకు నిచ్చెనవేద్దామని బయలుదేరిన మద్రాసుప్రభుత్వంవారి చర్యలు వింతగా దోచకమానవు.

ఆస్ట్రియా కొత్తప్రభుత్వం: బ్రిటిష్‌వారి రహస్యపత్రం!

డ్రూపియర్సన్ కొత్త కూపీ

లండన్, జూలై 11 భారతదేశంలో యూనైటెడ్ ప్రతినిధిగా పనిచేసిన విలియం ఫిలిప్స్ 'పెద్దమనిషి' కాదనీ, అతణ్ణి తిరిగి భారతదేశానికి పంపరాదనీ బ్రిటిష్ ప్రభుత్వం అమెరికా ప్రభుత్వానికి వ్రాసిన దన్న రహస్యాన్ని బట్టబయలు చేసిన డ్రూపియర్సన్ ఇప్పుడు మళ్ళీ ఆస్ట్రియా విషయమై ఇంకొక గుహ్యాన్ని బయలు పెడతానంటున్నాడు

ఆస్ట్రియా తాత్కాలిక ప్రభుత్వాన్ని ఆమోదించే విషయమై బ్రిటిషు విదేశాంగ కార్యాలయంవారు వ్రాసిన పత్రం ఒకటి డ్రూపియర్సన్ చేతుల్లో పడిందట. దానిని ఆయన లేపు ప్రకటిస్తాడట.

ఆస్ట్రియా కొత్త ఛాన్సెలర్‌గా కార్ల్ రెన్నర్‌నుకూచో పెట్టడంలో రష్యన్లు బ్రిటన్ అమెరికాల కన్ను కప్పారని శాన్ ఫ్రాన్సిస్కోలో కొందరు బ్రిటిషు, అమెరికన్ రాజకీయ వేత్తలు ప్రచారం చేశారనీ, ఈ పత్రం తద్విరుద్ధమైన వృత్తాంతాన్ని తెలుపుతోందనీ అతడన్నాడు.

ఈ పత్రం పియర్సన్ చేతుల్లో ఎట్లా పడిందా అని లండన్, వాషింగ్టన్ నగరాల్లోని రాజకీయ వర్గాలలో అందోళన నాళ్చ్యాయి తెలిపుచున్నారు

గ్రీసులో బ్రిటన్ జోక్యం

గ్రీసులో బ్రిటన్ జోక్యం కలిగించుకొన్న విషయమైకూడా పియర్సన్ ఒక రహస్యాన్ని బయటపెట్టాడు

ఆరువు-కవులు చట్టం ప్రకారం గ్రీసుకు పంపిన ఆయుధాలు తిరిగి అమెరికాకు పంపవలసిందనీ, వాటిని జపాన్‌పై జరిగే యుద్ధంలో ఉపయోగించవలసిఉన్నదనీ అమెరికా సెనేటు సూచించినప్పుడు ఆ తిరిగి పంపేవాటిలో ఏథెన్స్‌నగర రక్షణకై బ్రిటిషువారు ఉపయోగిస్తున్న అమెరికానుంచి ఆరువు - కవులు చట్టం ప్రకారం వచ్చిన టాంకులుకూడా చేరుతాయని గ్రీకులనుకొన్నారట

ఇప్పుడు గ్రీసులో 7,300 మంది బ్రిటిషు సైనికులున్నారట జర్మన్లు గ్రీసును విడ్చుటకుకారణానికి ఉపయోగించిన సైనికుల సంఖ్యకంటే ఈసంఖ్య హెచ్చట.

జపాన్‌తో రాజకీయ యుద్ధానికి కావలసిన హంగులు

అమెరికన్ వ్యాఖ్యాత సూచన

లండన్, జూలై 11 జపాన్‌పై జరిపే రాజకీయ యుద్ధానికి కావలసిన హంగులు సమయమై న్యూయార్కులోని 'పి ఎం' పత్రిక వ్యాఖ్యాత లెర్నర్ ఈదినపత్రికలో సూచనలు చేశాడు ప్రాచ్యస్థితి విషయమై రష్యాతో రాజకీయ ఒప్పందిక చేసుకోవాలి. చైనా జాతీయ ప్రభుత్వం కమ్యూనిస్టులతో సమాధానానికి రావాలని ఒత్తిడిచేయాలి.

ఇండియా, ఇండో-చైనా, బర్మా, బోర్నియోలలో సామ్రాజ్యతత్వం వల్లా, వలసవిధానంవల్లా ఏర్పడిన దౌర్భాగ్యస్థితిని తొలగించడానికి గట్టి ప్రయత్నం చేయడం ద్వారా మిత్రరాజ్యాలు సామ్రాజ్యతత్వాన్ని గురించి, వలసవిధానంగురించి చెప్పే మాటలు నిజమనిపించాలి

ఇదికాక, జపాన్‌వారిని కూడా మానవులుగానే పరిగణిస్తామని జపాన్‌వారిని ఉద్బోధించి చేసే ప్రచారం లోకి కెక్కి పెట్టాలి

వైస్రాయితో పంజాబు ప్రదాన సమాలోచన

సిమ్లా, జూలై 12 [illegible] ప్రధాని [illegible] ఖాన్ గారు వైస్రాయి వారానికి [illegible] వేలలో [illegible] మాట్లాడారు

సిమ్లాసభ ఫలితాలకై వేచియుండుడు

నిరుత్సాహమునకు కారణంలేదని ఆచారిగారు

సిమ్లా, జూలై 11 శ్రీసి రాజగోపాలాచారిగారు నేడు దాక్షిణాత్యుల క్లబ్బులో, స్త్రీలు విశేషంగా వున్న సభయందు ఉపన్యసించుచు సిమ్లాసభ ఫలితములకై వేచియుండవలసినదని సభా సభులకు సలహా నొసంగిరి 'జూలై 14 తేదీని నిశ్చితముగా యేమీ చెప్పకపోయినను సభ ఫలితములకై ఈ మాసాంతము వరకైనను వేచియుండడమను బ్రిటిష్ ప్రభుత్వమువారు నిర్ణయము చేసికొనవలసి యున్నది. వారికి మరము వ్యవధి యివ్వవలెను' అని ఆచారిగారనిరి

ముస్లిమ్ లీగువారి దేసబ్జెక్టు కోర్కె విషయమై ప్రస్తావించుచు రెండు కారణములవల్ల నిరుత్సాహమునకు తావొసంగరాదనిరి (1) లీగు ప్రతికూలవైఖరి బాగుగా నెరింగియుండియే బ్రిటిష్‌వారు ప్రతిపాదనల గావించిరి. జిన్నాగారు అంగీకరించినగాని యేమియు చేయరను వాగ్దానమును గావింప వేవెల్ ప్రభువు మొదటినుండి నిరాకరించుచుండెనని కనుక లీగు కేటాయించినను వేవెల్ పథకము అమలుచేయబడునని ఆశించుటకు కారణములు కలవు (2) కాంగ్రెస్ చరిత్రలో మొదటిమారు కాంగ్రెస్‌వారు తమ యావద్బలమును వేవెల్ పథకమును సమర్థించుటయందు వినియోగించిరి కనుక బ్రిటిష్ ప్రభుత్వమువారు ఇండియా ప్రభుత్వమునకు స్థిరత్వమును, ప్రజాప్రతినిధి స్వరూపమును చేకూర్చి అంగ్ల భారతదేశముల మధ్య యేర్పడిన వైమనస్యమును తొలగించుటకెన్నేని కారణములు కలవు

కాంగ్రెస్ మహానాయకులను నెహ్రూ, పటేల్, రాజేంద్రబాబులవంటి వారు భాగ్యత సంగీకరించిన యెడల మిశ్రప్రభుత్వములో యెన్ని లోపము లున్నను యిప్పటికి బంగారముగా మారునని వేవెల్ పథకము జూన్ 14 తేదీన ప్రకటింపగానే తాను మహాత్ముని గ్రాసెనని ఆచారిగారు చెప్పిరి కాంగ్రెస్ వారు తాను కోరినట్లు చేసినందుకు సంతసించిరి

'నిర్ణీతమగు ఒకానొక తేదీలోగా మీరు హిందూమహమ్మదీయ సమస్యను పరిష్కరించుకొనవలెను ఇట్లు చేయని యెడల మీగతి మేము చూచుకొనవలసి యుండును' అని దాక్షిణాత్యులు ఔత్తరాహులకు నోటీసివ్వవలెనని ఆచారిగారు చెప్పుచు ఉపన్యాసము ముగించిరి

(ఆ ప్రె)

జిన్నాకు రాజగోపాలాచారి సమాధానము

సిమ్లా, జూలై 11 శ్రీ సి. రాజగోపాలాచారిగారు నేడు పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు జిన్నాగారు లేవదీసిన రెండు ముఖ్యసమస్యలకు సమాధాన మొసంగిరి వీనిలో మొదటది వాకిస్థానుకు సంబంధించినది. రెండవది ముస్లింలీగు భారతదేశమునందలి మహమ్మదీయులందరి ప్రతినిధిసంస్థ యనువాదము తాత్కాలిక పరిష్కారం గావించుసందర్భమున ఈరెండు సమస్యలపై నిర్ణయము జరుగదనిన్నీ, అది భవిష్యత్తుకు వదలివేయబడుననిన్నీ ఆచారిగారనిరి. 'మూలన రాజ్యాంగసూత్రమును విచారించునప్పుడు పాకిస్థానుసమస్యను విచారించి నిర్ణయము చేసెదరు ఇక రెండవదానివిషయమున తాము భారతదేశమునందలి మహమ్మదీయులందరి ప్రతినిధులని లీగువారు రాజీపడు ఎన్నికలలో బుజువు చేసిన యెడల లీగుకు అనుకూలముగా నిర్ణయము జరుగును ప్రస్తుత సమయమున కాంగ్రెసు ఖిలాఫత్ సభ్యుల సంఖ్యను బట్టి మాచియెడల ఈ వాదము నిరాధారము, కేవలము ఊహలపై ఆధారపడియున్నదని స్పష్టము కాగలదు కనుక బ్రిటిషు పథకము, నిర్ణయము జరుగని తండుసమస్యలపై సమాలోచనలు నాధారము చేసికొనుటలో ఆశ్చర్య మేమియులేదు లీగువారు లీగుకు వైదనని మహమ్మదీయులను మభ్యపరచుటకు న్యాయమైన కారణ మేమియులేదు ఈ కారణములవల్ల అవిరామకృషి కావలెనని జిన్నాగారు తెలిసినా వాదములు అంగీకరింప వీలులేదు' అని ఆచారిగారనిరి

రాష్ట్రీయ ప్రభుత్వములో మైనారిటీ వర్గముల ప్రతినిధులు ఉండవలసిన పథకము గురించి నిచ్చుచున్నదనిన్నీ, కేంద్ర ప్రభుత్వ సమస్యను పరిష్కరించుటకు లీగువారు తోడ్పడిన యెడల ఈ సిద్ధాంతమునకు కాంగ్రెసువారు ఆక్షేపణ చెప్పరనిన్నీ ఆచారిగారనిరి

జిన్నా సమాధానకాశము

వేవెల్ పథకమును అమలుచేయు విషయమై అంగీకరింపవలసినదని తమలో ఉత్తమాత్తములను వారిని కాంగ్రెసు కోరినట్లు తెలిసియే యున్నది [illegible] యిచ్చిన సూచనలను [illegible] అంగీకరింపవలసి వస్తుందేమో అని [illegible] ఆలోచించి నిర్ణయించుకొనుటకు [illegible] ఆశించిన సంతృప్తికర మైన తాత్కాలిక పరిష్కారము జరుగుటకు యత్నించవలెను మంచి అవకాశము యిప్పటికంటె అనుకూలము వాకిస్థాన ఉద్యమము [illegible] అని ప్రకటించిరి [illegible] తెలిపారు అని ఆచారిగారు చెప్పిరి. (ఆ ప్రె.)

వేవెల్ పథకమునకు జిన్నా ప్రత్యామ్నాయ

కేవలము అసంగతమని అబ్దుల్ కయూమ్

లక్నో, జూలై 11 'భారతరాజ్యాంగ పరిష్కారమునకు కాంగ్రెస్‌వారు పాకిస్థానును ప్రాతిపదికగా అంగీకరింపవలెను. అటుతర్వాతి ముఖ్యసమస్యలను పరిష్కరించుటకు మరియొకసభ జరుగవలెను' అని జిన్నాగారు సూచించియుండిరి వేవెల్ ప్లానుకు ప్రత్యామ్నాయంగా ఆయన ఈ సూచన గావించి యుండెను ఈసూచన సిమ్లాసభ కార్యక్రమమునకు సంబంధించి నంతవరకు కేవలము అసంగతమని అబ్దుల్ కయూమ్‌ఖాన్ ఎమ్ ఎల్ ఏ (కేంద్ర) గారు నేడు పత్రికాప్రతినిధులతో ముచ్చటించుచు చెప్పిరి సిమ్లాసభ కేవలము తాత్కాలిక సమయమునకు సంబంధించినదని అందరు అంగీకరించినన్నీ, అథవా కాంగ్రెస్ వారు జిన్నాగారి ఈకోర్కె నంగీకరించినను పాకిస్థాను ప్రాతిపదికపై ఒడంబడికకు వచ్చు ప్రయత్నములు బొంబాయిలో జరిగిన గాంధి-జిన్నా సంభాషణలవలె భగ్నమగునని కయూమ్‌గారనిరి

దేశాయి-లియాకతాలీ ఒడంబడిక విషయమై ప్రశ్నింపగా కేంద్రమున మిశ్రప్రభుత్వమే ర్పడుచుటకు కాంగ్రెసువారికి 40 వంతులు, లీగుకు 40 వంతులు తక్కినవారికి 20 వంతులు ప్రాతినిధ్య మిచ్చు యేర్పాటు దానిలో వుండెననిన్నీ, ఈయేర్పాటు ఉత్తమమైనదిగా తలపబడెననిన్నీ వారనిరి ఇట్టి ఒడంబడిక జరుగలేదని జిన్నాగారు శాసనసభా ముఖమున చెప్పినప్పటికి అది వుండెననిన్నీ, ఆ ఒడంబడికకు సంబంధించిన పత్రములు దేశాయిగారివద్ద వున్నవనిన్నీ చెప్పిరి ఈ పత్రములు ప్రచురింపబడునను ఆశను నెలబుచ్చిరి

'కాంగ్రెస్‌లో చాలమంది మహమ్మదీయులుకలరు కనుక తమ సంస్థ కేవలము హిందూ సంస్థయను వాదమును కాంగ్రెస్ ఎన్నటికి అంగీకరింపజాలదు' అని కయూమ్ గారనిరి

ముందేర్పడగలకేంద్రప్రభుత్వములో 5 మహమ్మదీయస్థానములను మహమ్మదీయులు మెజారిటీలో వున్న 5 రాష్ట్రీయ ప్రభుత్వముల నిర్ణయమునకు వదలుట ఉత్తమమని ఖానుగారనిరి ఇట్లుచేసినయెడల రాష్ట్రీయ ప్రభుత్వముల స్వరూపము మారిన యెడల కేంద్రమునందు వారి ప్రతినిధులు గూడ మారుదురనిన్నీ, ఈ పద్ధతివల్ల సాధ్యమైనంత యెక్కువమంది మహమ్మదీయుల తోడ్పాటు కేంద్ర ప్రభుత్వమునందలి ముస్లిమ్ సభ్యులకు లభించినదనునిన్నీ ఖానుగారనిరి

ఈ పద్ధతిని లీగు యెందుకు అంగీకరింపలేదని యడుగగా, 'లీగుకు నిజమైన బలము లేదు పరిహాస్యం, పంజాబులలో వారెన్నటికి అధికారములోనికి రాలేరు సింధు, బెంగాలు, అసాములలో పరిస్థితి విషయముగా వున్నది లీగు అధికారములో వున్న రాష్ట్రీయములలో స్థితిగతులు అత్యంత శోచనీయముగా వున్నవి' అని ఖానుగారనిరి

లీగు లేకుండ తాత్కాలిక ప్రభుత్వము జయప్రదముగా జరుగు అవకాశం కలదా యని యడుగగా, భారత మహమ్మదీయులు అణచివేయబడుచున్నారని కాంగ్రెస్ బ్రిటిష్ ప్రభుత్వమువారితో చేరినని వారు ప్రచారంచే మహమ్మదీయులను లీగులోనికి [illegible] వారు బ్రయత్నించెదరనిన్నీ, ఆ సమయమున పూర్ణ ప్రభుత్వము సమర్థత మారిన యెడల ఈ ప్రచారం నిష్ప్రయోజనమై శిథిలమగునని ఖానుగారు చెప్పిరి (ఆ ప్రె)

చాంగ్‌కైషేక్‌కు లండన్ భారతీయుల సందేశం

లండన్, జూలై 11 జపాన్ సామ్రాజ్య దాహానికి ఎదురునిల్చి వీరవిక్రమాలు నెరపుతున్న చైనాజాతికి మీకు లండన్‌లోని భారతీయులు తమ [illegible] సహృదయాన్ని [illegible] కాంక్షిస్తూ జనాబ్ [illegible] మొహియుద్దీన్ జనరలిస్సిమో చాంగ్‌కైషేక్‌కు ఒక సందేశం పంపారు

కష్టమగును న్యాయమును ప్రతిపాదనలపై ఏకీభావము లేనంతమాత్రముచేత సంగడపకుండు దృఢసంకల్పముతోనే బ్రిటిషు ప్రభుత్వమువారు ఈ సమావేశ పరిచిరి లక్ష్యకోర్కెలలో స్వల్పాంశములను గూడ పోగొట్టుకొనకుండ, ఏ స్వల్పాంశమునకు భంగం కలుగకుండా యావద్భారతదేశ క్షేమమునకై తాము చేయదగిన దానిని చేయుటకు సిద్ధపడి అవకాశము లభించిన సంతృప్తికరమైన తాత్కాలిక పరిష్కారము జరుగుటకు యత్నించెదరు మంచి అవకాశము యిప్పటికంటె అనుకూలము వాకిస్థాన ఉద్యమము [illegible] అని ప్రకటించిరి [illegible] తెలిపారు అని ఆచారిగారు చెప్పిరి. (ఆ ప్రె.)

సిరాసాభాషణం

(1-వ పేజీ తరువాయి),

ఇప్పటివరకూ మహాత్ముని ప్రార్థనలు మామూలుగా 'మనోహరవిల్లా'కు వెలుపలనే జరుగుచూవచ్చినవి ఈ సాయంత్రం మాత్రం గాంధిజీ తన గదిలోనే ప్రార్థన చేసుకున్నాడు సాయంత్రం చాలా సేపు పండిట్ నెహ్రూ, కాంగ్రెస్ అధ్యక్షులనిన్నీ, ఇతర కాంగ్రెస్ ప్రముఖులతోనూ గాంధిజీ ప్రస్తుత పరిస్థితిని గురించి చర్చించాడు

12-వ తేదీ సాయంత్రానికి పరిస్థితి కొంతవరకు స్పష్టపడవచ్చు కాంగ్రెస్ అధ్యక్షుడు ఆజాద్‌కు వైస్రాయి వేవెల్ తన ప్లానేమిటో సూచిస్తాడు అందువల్ల ఆజాద్ - వేవెల్ సమాలోచన జరిగేవరకూ కాంగ్రెస్‌వారు తమ నిర్ణయాన్ని ప్రకటించరు

ఈరోజు రాజకీయ సంచలనం విశేషంగానే కనిపించింది లీగ్ వర్కింగ్ కమిటీ రెండుసార్లు సమావేశమైంది వైస్రాయిగారు సంచి వచ్చిన వర్తమానాన్ని లీగ్ సభ్యులు చర్చించారు. కొత్త కార్యవర్గంలో పనిచేయవలసిన ముస్లిము సభ్యుల పేర్లను నామినేట్‌చేసే అధికారం ముస్లిం లీగుకే వుండాలని ఉద్ఘాటించడానికి జిన్నాకు లీగ్ కమిటీ సభ్యులు అధికారం ఇచ్చారు.

తనకూ వైస్రాయికీ మధ్య జరిగిన సంభాషణను గురించి జిన్నా ఈ సాయంత్రం లీగ్ కమిటీ సభ్యులకు తెలియ జేశాడు జిన్నా అనుసరించిన విధానాన్ని ముస్లిం లీగ్ వర్కింగ్ కమిటీ సభ్యులు ఆమోదించారు 12 వ తేదీ సాయంత్రం 8 గంటలకు వైస్రాయి, పూర్తిగా ఆజాద్‌తో సమాలోచన జరపుతాడనే వార్తను మహామ్మడీ రాష్ట్రపతికి అందజేశాడు

12 వ తేదీన జరిగే వైస్రాయి-ఆజాద్ సమావేశం చాలా ప్రధాన మైనదనీ, సిమ్లా సభ భవిష్యత్తే ఈ సమావేశం వల్ల తేలబోతున్నదనీ చెలుస్తున్నది

వైస్రాయి - జిన్నా సంభాషణలు

వైస్రాయి మొత్తం జాబితాలో 13 మంది

ముస్లింలీగుకు 4 స్థానములు

సిమ్లా, జూలై 4 నేడు బుధవారం సాయంకాలం వైస్రాయితో జిన్నాగారు 15 నిమిషములు మాట్లాడిరి. సిమ్లాసభకు వచ్చిన వేర్వేరు పార్టీలవారు దాఖలుచేసిన పేర్ల జాబితాలలోనుంచి వైస్రాయి తన కార్యవర్గమునకు 13 మందిని ఏరి కోరి తీసికొని జాబితా తయారు చేశాడనిన్నీ యీ జాబితాను జిన్నాగారికి పంపించినా డనిన్నీ ముస్లిం లీగు వర్గమువారు చెప్పుకొనుచున్నారు వైస్రాయి తయారుచేసిన ఈ జాబితాలో (1) ముస్లిం లీగు సభ్యులు నలుగురు (2) ఒక యూనియనిస్టుపార్టీ ప్రతినిధి (3) కాంగ్రెసు హిందువులు నలుగురు (4) ఒక హిందూ మహాసభ ప్రతినిధి (5) షెడ్యూల్డు తరగతి ప్రతినిధి ఒకడు (6) సిక్కుల తరపున ఒకరు (7) భారతీయ క్రయిస్తవుల తరపున ఒకడు—మొత్తము 13 మంది

మహమ్మదీయ సభ్యులనందరిని పేర్కొనినిమంత్రింపుటకు హక్కు ముస్లింలీగుకు మాత్రమే కలదని జిన్నాగారు మొదటి నుండియు గా వించుచు వున్నారు ఇప్పుడు వైస్రాయి తన యిష్టప్రకారంగా మహమ్మదీయ సభ్యులను నిర్ణయించారు గనుక జిన్నాగారు వైస్రాయి రూపొందించిన జాబితా ఆమోదింపజాలమన్నారు. జిన్నాగారు వైస్రాయితో ఆకితిగా తమ అభిప్రాయము తెలియజేసి, సిమిలహోటలుకు తిరిగి వచ్చినతోడనే ముస్లింలీగు వర్కింగు కమిటీ యావత్తు విషయములను వివరించి సలహా యిచ్చినారు జిన్నాగార

రాష్ట్ర వార్తలు

చోడవరం

చోడవరం తాలూకా ఉపాధ్యాయుల మహాసభ చోడవరంలో డి. ఇ. ఓ. అయిన ఉపాధ్యాయుల సత్యనారాయణ సంతులు గారి అధ్యక్షతను రెండురోజులు జరిగి జులయి 2 న సమాప్తమైనది. విద్యా శాఖా కారులును, సుమారు 200 మంది ఉపాధ్యాయులును పచ్చారు విద్యా ప్రదర్శనం పక్కగా ఏర్పాటైనది. ఉపాధ్యాయుల స్థితి కరువుభత్యం యివ్వవలెననియు, యిడెడ్ స్కూల్స్ ఉపాధ్యాయులకు బోర్డు స్కూల్సు ఉపాధ్యాయులకు కిచ్చినంత జీతాలివ్వవలెనని, ప్రాథమికవిద్యాభ్యాసం నిర్బంధంగా చేయించవలెనని ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానించారు. జీతాలు చెల్లింపట, ఉపన్యసించుట మున్నగు విషయాలలో ఉపాధ్యాయులకు హానికలిగిన వారిని బహుళీకరించారు.

బళ్లారి

బళ్లారి హిందూమహాసభవారు జులై న రాయలసీమ కేసరి గుడూరు అమ్మప్ప శెట్టిగారి అధ్యక్షతన సభచేశారు. వేవెల్ ప్రస్తావనలోని హిందూ సభ్యుల కు పాతినిధ్యం కలిగించవందుకు ఖండిస్తూ తీర్మానం, నారాయణస్వామి, శాంత రుద్రప్ప, రాజగోపాలశెట్టిగారు ఉపన్యసించారు.

కర్ణాట కాంగ్రెసువీర స్వర్గీయ కాజల్లి హనుమంతరాయ స్మారకనిధి పక్షాన్ ఆర్. యస్. హుక్కేరికర్ గారు బళ్ళారి జిల్లాలో జులై 5 నుండి వరకు సంచారం చేశారు.

చిలకలూరిపేట

నరసరావుపేట తాలూకాబోర్డు ప్రాథమికోపాధ్యాయులు. సాధారణ సమావేశం జులై 1 న చిలకలూరిపేట బోర్డు గరల్స్ స్కూల్‌లో టి. వేంకటేశ్వర్లుగారి అధ్యక్షతన సమావేశమైనది. జి. ప్రేమబాయి గారిని అధ్యక్షురాలిగను, సి. హెచ్. లక్ష్మయ్యగారిని కార్యదర్శిగను, మరి 3 గురిని కార్యవర్గ సభ్యులుగను ఎన్నుకున్నారు. జిల్లా రాష్ట్ర సంఘాల స్థాపకు అనుమతి కోరుతూను, ఇతర ప్రభుత్వోద్యోగులతో బాటు జనవరి నుంచి కరువుభత్యం అడుగుతూనూ తీర్మానించారు.

పందిళ్లపల్లి

బాపట్ల తాలూకా పందిళ్ళపల్లి గ్రామ దేశేత సంఘమువారు జులై 1 న పృథివీశ్వరయ్యగారి అధ్యక్షతన సమావేశమై బాపట్ల తాలూకా చేనేత తృతీయ మహాసభకు పేరక తాతయ్యగారిని ఆహ్వానించుటకు సంఘాధ్యక్షునిగను, కోనంకి వేంకట సుబ్బారావుగారిని ప్రధాన కార్యదర్శిగను ఎన్నుకున్నారు. సజ్జా భాస్కరరావుగారి అధ్యక్షతన జులై 28, 29 తేదీలలో మహాసభ జరుపనిశ్చయించారు.

నారేపల్లె

పుంగనూరు తాలూకా రైతుసంఘ సమావేశం జులై 7 న నారేపల్లెలో కె. సుబ్బారావుగారి అధ్యక్షతన జరిగినది. రాష్ట్రరైతు కాంగ్రెసుకు అనుబంధ సంఘముగా పనిచేయ తీర్మానించారు.

పెదపులివర్రు

రేపల్లె తాలూకా పెద పులివర్రులో జులై 2 న గుత్తా చలమయ్యగారి అధ్యక్షతన గుంటూరు జిల్లా రైతు కాంగ్రెస్ ప్రచారకులు వారు సభ చేశారు. జిల్లా రైతు కాంగ్రెస్ కార్యదర్శి బి. సత్యనారాయణ రెడ్డిగారు రైతుఉద్యమాన్ని గురించి ఉపన్యసించారు. రాష్ట్ర యువ కాంగ్రెసు అధ్యక్షుడు వి. యల్. సుందరరావుగారు కాంగ్రెసు చరిత్ర తెలిపారు. జిల్లా రైతు కాంగ్రెస్ అధ్యక్షుడు అంచే జగన్మోహనరావుగారు సభికులు రైతు సంఘాల విషయమై వేసిన ప్రశ్నలకు సమాధానం చెప్పారు. రాత్రి బి. నాగేశ్వరరావుగారు రైతు బుర్రకథ చెప్పారు.

గుంటూరు

జులై 7 సాయంత్రం హిందూ మహాసభాధ్యక్షు శ్రీ శ్యామప్రసాద ముఖర్జీగారు న్యాయవాది సంఘసభ్యులను కలుసుకొని వేవెల్ ప్రస్తావనమునుగురించి చర్చించారు. తర్వాత ఆంధ్రవిశ్వవిద్యాలయపు ప్రకృతి వైస్ చాన్సెలర్ లక్కరాజు సుబ్బరావుగారు పిలువగా ముఖర్జీగారు విశ్వవిద్యాలయ ఆవరణలో విద్యార్థుల కర్తవ్యములనుగూర్చి, విద్యాలయ భవిష్యత్తులను గురించి ముచ్చటించారు. డాక్టరు సూరి భగవంతంగారి వందనవాచకంతో సభ ముగిసింది.

చుండుపల్లి

చిత్తూరుజిల్లా టి. చుండుపల్లి గ్రామ సంఘం హెచ్. యస్. సింహంగారి అధ్యక్షతన సమావేశమైనది. కస్తూర్బా స్మారకచిహ్నంగా గ్రంథాలయం పెట్టదలచారు. డి. రామసుబ్బారెడ్డి స్మారక చిహ్నంగా కడపలో పెట్టే హరిజన పాఠశాలకు యథాశక్తి సాయముచేయ నిశ్చయించారు.

కైకలూరు

కైకలూరు తాలూకా రచయితల సంఘ కార్యవర్గం జులై 3 న కైకలూరులో సమావేశమైనది. ఆంధ్రకళ అనే మాస పత్రికను ప్రచురించుటకు, కైకలూరు తాలూకా చరిత్ర వ్యాసరచన పోటీ జరుపుటకు నిశ్చయించిరి.

సల్లూరు

గుంటూరుజిల్లా రైతుకాంగ్రెసు ప్రచారదళంవారు నల్లూరులో 4 న సభచేశారు. గుత్తా రాఘవయ్యగారి ప్రార్థనానంతరం జిల్లా రైతుకాంగ్రెస్ అధ్యక్షుడు అంచే జగన్మోహనరావుగారు రైతు ఉద్యమం గూర్చి ఉపన్యసించారు.

భీమవరం

12 నాగస్వరకచేరీలు, కోయ నాట్యం కోలాట వినోదాలతో మావుళ్ళమ్మ వారి జాత్సవం 7 న జరిగినది.

హిందూపురం

హిందూమహాసభవారి నిర్దేశాను సారం 9 న వేవెల్ ప్రస్తావనా నిరసన సభ జరిగినది.

పట్టణ వార్తలు

మద్రాసు శాసనసభ కాంగ్రెస్‌పక్ష సమావేశం

వాయిదా పడుటకు కారణం

మద్రాసు, జులై 11: ఈ నెల 15-వ తేదీన జరుగవలసిన మద్రాసు శాసనసభ కాంగ్రెస్‌పక్ష సమావేశం స్థానే సమావేశ ఫలితం తేలేవరకూ వాయిదా వేయవలసిందని అధిక సంఖ్యాకులు సూచించినందువలన, కాంగ్రెస్ ఉన్న తాధికారులూ ఒకే విధంగా సూచనచేసి ఉన్నందువలన, వాయిదా పడినట్లు తెలుస్తున్నది.

రాష్ట్రమంత్రులందు మంత్రివర్గ పునస్థాపన విషయమై, ముఖ్యంగా మద్రాసు రాష్ట్రం విషయమై కార్యవర్గ సభ్యులు చర్చిస్తూ ఉన్నట్లు తెలుస్తున్నది.

భాగవతర్ కృష్ణన్ అపీలు అనుమతి

ఇతర ముద్దాయిల అపీళ్లుకూడా అంగీకరింపబడినవి

మదరాసు, జులై 12 లక్ష్మీకాంతం హత్యకేసులో యావజ్జీవ శిక్ష విధింపబడిన త్యాగరాజ భాగవతర్, కృష్ణన్, వడివేలు, నాగలింగం, రాజాబాదర్, ఆర్యవీరసీనన్ తరఫున అపీలు దాఖలు చేసుకోవాలనే దరఖాస్తులు ప్రధాన న్యాయమూర్తి, న్యాయ లక్ష్మణరావుగారు విని అపాయింట్లుమీద నిజపరిస్థితులకు సంబంధించిన విషయాలబట్టియు అపీలు దాఖలు చేసుకోటానికి అనుమతించారు.

1 వ ముద్దాయి వడివేలు 2 వ ముద్దాయి నాగలింగం 6 వ ముద్దాయి ఆర్యవీరసీనన్ 7 వ ముద్దాయి రాజాబాదర్ అపీళ్లను పూర్తిగా అనాయింటుమీద న్యాయమూర్తులు దాఖలు చేసుకొన్నారు. లా బి. పి. టి. సంగస్వామి అయ్యంగారు భాగవతర్, కృష్ణన్ తరఫున ముద్దాయిల తరఫున వాదించారు.

దత్తాత్రేయమఠం భక్తులసంఘం

మదరాసులో చింతాద్రిపేటయందు 142 స్వామినాయకన్ వీధిలో కుర్టాలంలోని దత్తాత్రేయమఠం భక్తులసంఘం కార్యవర్గం ఎన్నుకొనుటకు సభ 13-వ తేదీ సాయంకాలం 6-30 గం. జరుగును. మఠాధిపతులు శ్రీ విమలానంద భారతీస్వామిగారు, హాజరయి పూజచేయుదురు.

గుడిసెకాలి 2 పిల్లల మరణం

త్యాగరాయనగరు తిరుమూర్తి వీధిలో ఒకకాపువాని గుడిసెయందు తల్లి, తండ్రి పనులకుపోగా మంగళవారం సాయంకాలం 5 గం. గుడిసెకు నిప్పంటుకొని అందున్న యిద్దరు పిల్లలు 5 సం॥లు, 6 నెలల వారు చనిపోయిరి.

సబ్ ఇనస్పెక్టరుకి గాయాలు

మదరాసు, జులై 11: నిన్న రాత్రి 8-30 గం. కీల్పాకు పోలీసు సబ్‌ఇనస్పెక్టరు కృష్ణస్వామినాయుడుగారు, దొంగను అనుమానించి వెంటబడగా ఆ దొంగ పిస్తోలుతీసి పారిపోయెను. సబ్‌ఇనస్పెక్టరును, వేరొక వాచమెను గాయపడి జనరలు ఆస్పత్రిలో చికిత్స పొందిరి.

అధ్వయిజరుల మార్పు

మదరాసు, జులై 11: శ్రీ కొంతి రామమూర్తి, అధ్వయిజరుగారు, యీ నెల 17 వ తేదీ నుండి 1 నెల కొరకు సంగబడిరి. వారిస్థానే జె. వి. బ్రవునుగారు అధ్వయిజరుగ నుంగరు. ఈ మార్పు ననుసరించి అధ్వయిజరుల పరిపాలనా శాఖలు యీ దిగువరీతి మారును:—

1. సర్. నా. స్ట్రాచీగారు—పన్నికు, ఆర్థిక, రెవెన్యూ ఎక్సైజు, రిజిస్ట్రేషను, పన్నులు, 2. సర్. తీ. ఆస్టిన్‌గారు—విద్యా, ఆరోగ్యం, న్యాయ, పన్నికు వర్కు శాఖలు. 3. డి. హెచ్. క్రిస్టీగారు—రెవెన్యూ, హోము, కార్మికశాఖలు 4. జె. వి. బ్రవునుగారు—రెవలుపుమెంటు, ఇరిగేషను.

ఉద్యోగుల మార్పులు

కె. సి. గ్రిఫిత్సుగారు ఐ. సి. ఎస్. రెవెన్యూ అండరు సెక్రటరీగా నియమింపబడిరి.

సయ్యదు మహమ్మదుగారు, మదరాసు సైరువుకు రేమనింగ ఆఫీసరుగా నియమింపబడిరి.

శ్రీ యస్. ఎస్. కృష్ణస్వామినాయుడుగారు, అడ్వకేటు, పర్చియప్ప గారి రిజిస్ట్రేటుగా తిరిగి ఎన్నుకొనబడిరి.

విందు

ప్రకాశం పంతులుగారి గౌరవార్థం 10 వ తేదీన శ్రీ గుంటూరు నరసింహారావు గారు తమయింట విందుచేసి, పలువురు పెద్దల నాహ్వానించిరి.

సర్పావరం

సర్పావరంలో జరిగిన సభలో ముస్లిం లీగు ముస్లిముల ఏకరాజకీయ సంఘమని తీర్మానించి టెలిగ్రాయికి, పన్నాగారికి తంతులు పంపారు.

కలరా

నెనాలిలో కలరా ప్రబలినది. 15 మంది వ్యాధిసోకి 6 గురు మరణించినారు.

బ్రిటన్‌లో మహాత్ముని సత్యాగ్రహ విధానం

ఇళ్లులేనివారికిఇళ్లనుచూపే జాగృతిసంఘం ఆదర్శం

లండను, జులై 11: ఇళ్లులేనివారికి ఖాళీగా ఉన్న ఇళ్లను ఇప్పించేందుకుగాను బ్రిటన్‌లో జాగృతిసంఘం అని ఒక వ్యవస్థ ఏర్పాటైంది. ఇది మొదట్లో బ్రిటన్‌లో ప్రారంభమైంది. క్రమంగా బ్రిటన్ అన్ని ప్రాంతాలకూ పాకింది.

లండన్లో ఇవ్వాళనే ఈసంఘం మొదటి సభ జరిగింది. ప్రభుత్వోద్యోగులు అన్ని ఇళ్లల్లోనూ మనుష్యులుండేట్లు చేసేవరకూ తమ సంఘం పనిచేస్తుందనీ, తమది రహస్య సంఘంకాదనీ, తాము ఆచరణలో పెట్టుతున్న మహాత్మాగాంధి సత్యాగ్రహ విధానమేననీ మనసంఘంవారు అంటున్నారు.

—

ఊరేగింపు అరెస్టులు

17 మందిని జామీనుపై విడుచుట

గుంటూరు, జులై 9: కట్టయ్య, యం. హనుమంతరావు, రేవయ్య, సుందరయ్య అనువారిని మరి 13 గురను కమ్యూనిస్టులను ఈ తాలూకా పోలీసువారు అరెస్టు చేశారు. మంగళగిరి సబ్ మేజిస్ట్రేటు వీరిని జామీనుపై విడిచినాడు. ఈ 17 గురును దొండపాడులో కీ॥ శే॥ నాగేశ్వరరావు శవమును ఊరేగింపు చేసినందున అరెస్టు చేశారట.

కర్నూలు జిల్లాలో విద్యాభ్యాసం

కర్నూలు, జులై 8: ఈ జిల్లాబోర్డు ప్రత్యేక సమావేశం 7 వ సాయంత్రం టి. టి. శేషారెడ్డిగారి అధ్యక్షతన జరిగినది. గూడూరు, మిడుతూరు, పుజలకుంట, రామర్ల, జేతంపల్లి, బండి ఆత్మకూరు, మద్దికెర, కోయిలకుంట్ల, శిరువెల్ల గ్రామాలలో బలవంతంగా ప్రాథమిక విద్యాభ్యాసం చేయించుటకు తీర్మానించారు.

అనంతరం జరిగిన సాధారణ సమావేశంలో 7 గురు సభ్యులు పూర్వపు రెండు సమావేశాలకు హాజరుకాక కోల్పోయిన సభ్యత్వమును పునరుద్ధరించారు.

జిల్లాబోర్డు పనివాళ్లకు, ఉద్యోగులకు గ్రేడుల నవరించి యుద్ధ ఎలౌన్సులు ఇవ్వ తీర్మానించారు.

జిల్లామద్య సలహాసంఘానికి మహమ్మద్ ఇస్మాయిల్ సాహెబ్‌గారిని జి. నరసన్నగారిని ఎన్నుకున్నారు.

గోరంట్ల, తర్లుపాడు తిరునాళ్లలో అనుటికివచ్చే బంట్లకు నాలుగుఅణాలు పన్ను, పశువులకు రెండణాల పన్ను చేయ నిశ్చయించారు.

ద్రాక్షారామ దేవాలయము

దివ్యజీవనసంఘ ద్రాక్షారామ శాఖాధ్యక్షులు లలిత ప్రసాదరావుగారు ఇలా వ్రాస్తున్నారు.

ఏప్రిల్ 2 లగాయతు మే 3 వరకు ద్రాక్షారామ త్రిభిమేశ్వర స్వామి వారి దేవాలయములో శ్రీరామ మహాయాగము జరిగించిన శ్రీసాధు కుమారులు పూర్ణాహుతి కొరకు ఒకచోట నేల త్రవ్వగా ఒక శిలావిగ్రహము బయటపడినది. ఆవిగ్రహమును సాధువులు జాగ్రత్త పరిచి యాగానంతరము వారి స్వస్థలమైన పద్మనాభగిరికి విశాఖపట్నం తీసుకువెళ్లినారు. ఈవిగ్రహము ఒక నాట్యభంగిమ మని కొందరి అభిప్రాయము. పార్థుల కాలపు నాటదో లేక క్రీస్తుల కాలము నాటిదో శిల్పకళా నైపుణ్యమును చాటు ప్రతిమయని కొందరి అభిప్రాయము. చారిత్రిక శిల్పకళా జిజ్ఞాసువులకందరకు ఎంతయో విమర్శనాధారమగు ఈశిల్పము ఇక్కడనుంచి తరలించుటకుగాను, తమకు తూర్పుగోదావరి జిల్లాకలెక్టరుగారు రాజమండ్రి సబ్‌కలెక్టరుగారు అనుమతి యిచ్చినట్లుగా సాధుకుమారులు చెప్పుచున్నారు. ఈ విషయంలో దేవస్థానం ధర్మకర్తగారు గాని, హెచ్. ఆర్. ఇ. బోర్డువారి ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారు గాని ఏ విధమైన ఆటంకము చేసినట్లు ఆధారములు కనుపించవు. దేవస్థానపు ధ్వంస్వ ప్రభువైన నిష్ఠగ్యమునకు తెలియపరచి పెట్టబడినట్లయితే శాంతి కాలమునకు దేవళములోని శ్రీ త్రిభిమేశ్వర స్వామిని శ్రీ మాణిక్యేశ్వరిని కూడ తెలియ మాటమువలో, వెరమువలో ప్రతిష్ఠ చేయుదురను భయము ప్రతివారికి హృదయాన వేదనను కలుగచేయుచున్నది.

అధికారులు యీలోపలను సరిచేసి గుడిని కట్టిన విగ్రహమును తిరిగి స్థాపించి కుమారులచే ఈ దేవాలయములో నాటింపి ప్రతిమ చేయగలనవదన్నిని యింతటనుంచి దేవాలయములో తగిన కట్టుబాట్లు చేయించవలసినదని కోరుచున్నాము. క్రొత్త రామవాసులున్నూ, పరిసర గ్రామవాసులు యీ క్షేత్రాభిమానులు చారిత్రిక శిల్పకళాభిమానులున్ను యీవిషయమును గురించి సముచితముగా వ్యవహారము జరిగించెదరని విశ్వసిస్తున్నాము.

నాజీయుద్ధనేతలకు బ్రిటిష్‌వారి ఆశ్రయం?

అమెరికా బ్రిటన్‌వర్గాల బిన్నాభిప్రాయాలు

లండన్, జులై 11: నాజీయుద్ధ నేరస్థులకు బ్రిటన్ ప్రభుత్వం ఇళ్లు ఇచ్చి ఆదరించడానికి ప్రయత్నిస్తున్నదని ఉద్రేకం కలిగించే వార్తతో ఒక వార్తను ప్రకటించింది ఈ వార్తను కమ్యూనిస్టు న్యాయవాది విడుదల చేసినారు.

జర్మన్ సైనిక వర్గాధిపతులు బ్రిటిష్ వలసలకు ప్రవాసం పంపే విషయమై జర్మనీలోని అమెరికా బ్రిటన్ దేశాల సైనికోద్యోగులు చర్చిస్తున్నారనీ, కొంతవరకు ఉద్దేశములు భిన్నాభిప్రాయాలతో ఉన్నాయనీ ఆ విలేఖరి వ్రాశాడు.

అంటే జర్మన్ సైనికవర్గ ధిపతులందరూ ఎలాంటి ప్రశ్నలో అరెస్టయినప్పటికీ మిత్ర ప్రధాన కార్యాలయంలోని బ్రిటిష్ సి. ఐ. డి. ఉద్యోగులు ఎవరందరినీ ప్రవాసం పంపేటానికి ఇష్టపడు వారు జర్మన్ ఉద్యోగులను గురించి గురించి చీలికీ, సంప్రదింపులతో కూడా సాక్షాత్కారాలలో, బ్రిటిష్ పార్లమెంటు సభ్యులతో సంప్రదింపులన్నారట.

ఫాన్‌రుంస్టెడ్, కెస్సెల్‌రింగ్ మొదలైనవారిని సూత్రం వీరిలో కలపరు. వారి విషయం బర్లిన్‌లో జరిగే నాయకత్రయ సమావేశంలో ఆలోచనకు వస్తుందట.

టాంజీర్ సమస్య

మిత్రరాజ్యాలు ఫ్రాంకోతో సంప్రతించరాదు

స్పెయిన్ ప్రజాస్వామికవాదుల అభిప్రాయం

లండన్, జులై 11: టాంజీర్ సమస్య విషయమై మిత్రరాజ్యాలవారు జనరల్ ఫ్రాంకోతో సంప్రతించరాదని లండన్, వాషింగ్టన్, పారిస్ నగరాలలోని స్పెయిన్ ప్రజాస్వామికవాదులు అభిప్రాయపడుతున్నట్లు యునైటెడ్ ప్రెస్ విలేఖరి వ్రాస్తున్నాడు.

ఫ్రాంకో ప్రభుత్వం న్యాయసమ్మతమైనదికాదనీ, ప్రవాసంలో ఉన్న స్పెయిన్ ప్రజాస్వామిక ప్రభుత్వమే న్యాయసమ్మతమైనదనీ వారంటున్నారు.

అమెరికా ఫ్రాన్సులలో ఈ అభిప్రాయానికి అనుకూల్యం అధికంగా ఉన్నది.

స్పెయిన్‌లోని అమెరికా దౌత్యవేత్తలు టాంజీర్ విషయం ఒక గీటురాయి అని, మిత్రరాజ్యాలు టాంజీర్‌పై పెత్తనాన్ని స్పెయిన్ ప్రజాస్వామికవాదులకు అప్పగించాలనీ వాషింగ్టన్ పోస్ట్ వ్రాసింది.

లీగ్ వర్కింగ్ కమిటీ సమావేశ ముగింపు

సమాజ్జీడా ప్రకటన

లీగ్ వర్కింగ్ కమిటీ సమావేశం ఈ సాయంత్రం 1 గంటకు ప్రారంభమయింది. కమిటీసభ్యులు లీగ్ సంస్థ అంతరంగిక సమస్యలను గురించి చర్చించినట్లు సమావేశాంతా సమాజ్జీడా తెలియజేశారు.

లీగ్ కమిటీ తిరిగి రెండ్రోజుకు సమావేశమయి నిర్ణయించలేదు. సభ్యులు స్వస్థలాలకే వెళుతున్నారు.

అందరికీ ఉచితము

మా లండన్ న్యూ గోల్డు వ్యాప్తిపరచుటకుగాను, ప్రస్తుతము 4 జతలు ఫ్యాన్సీ గాజులు, బంగారు ఫ్యాషన్ ఒకవుంగరం, బాలాంతో ఒక గొలుసులు, ఒక జత కాపు పోసులు కలిగిన ఒక పెట్టె, అన్ని మంచి క్వాలిటీలు కలవి ఉచితముగా పంపెయుచున్నాము. కనుక ప్రతివారికి యిచ్చుటకు సిద్ధపరచుకొనుచున్నాము. మా బంగారం, అతి శుద్ధమైన అసలు బంగారపు సమానంగా నుండును. అసలు బంగారపు గీతిన్ని గలుపబడ్డవి. గమనించిన కొద్దిటలను, విశదపరచుటకు ఆడంబరము కొంచెంగా యిచ్చినట్లు కాగితము జాబులు ఇంగ్లీషులోనే వ్రాయబడెను. 1 (2-150)

L. C. COMPANY.
P. B. 165, (A. P. M) Lahore.

హార్టు బ్రాండు రంగులు + యుసేమిలున్

42 సంవత్సరముల అనుభవ ఫలమేమనగా ఈ ఉన్నతమైన పాలిమార్ పెయింట్లు, హిందూదేశమున, హిందువులచే తయారు చేయబడినది. అనేక విధమైన రంగులలో దొరకును. రంగుకార్డులు కావలసిన వారికి పంపబడును.

Shalimar
పెయింటు, కలరు & వార్నిషు
కంపెని లిమిటెడు
పోస్టు బాక్సు 136, మదరాసు

ఏజంట్సు:
మెసర్స్. శ్రీపాద పరసింహారావు బ్రదర్స్, కాకినాడ, తెనాలి, విజయవాడ, పాలకొల్లు

S.P.58



ప్రసిద్ధిచెందిన చిప్టిడైమండ్ ఆయిల్ ఎక్స్‌పెల్లరులు

భారతదేశమున తరతరాల నుంచి పేలకొలది పనిచేయుచున్నవి.

సోల్ ఏజంట్లు:
కె. యల్. నరసింహారావు అండ్ సన్సు,
ఇంజనీర్లు, బెజవాడ.

రుచికరమైన, ఆరోగ్యకరమైన ఫలాహారములకు
సుప్రసిద్ధమైన హోటలు

శ్రీ బృందావన రెస్టారెంటు

బ్రాహ్మణ కాఫీ అండ్ భోజన హోటలు.
కందుల రామకోటయ్య మేడలో
గాంధినగర్, బెజవాడ.

వారములో చెక్కిళ్లకు గులాబిరంగు యేర్పడినది

"మహాశక్తిదాత"యొక్క అద్భుతశక్తి.

కాంగ్రెసుయొక్క సిఫార్సులు.

"బాధపీడితులైనవారి కందరికి దీనిని సిఫార్సు చేయవలసినదిగా పాఠకులను కోరుచున్నాము." —కాంగ్రెస్ (దినపత్రిక), డెల్హీ.

మరా:—యీక్రింది న్యాసమునుగురించిగాని లేక దానిలో ప్రకటించిన యోగ్యతాపత్రములయొక్క సత్యాసత్యముల గురించి గాని యెవరికైన సందేహమున్నయెడల వారు మహాజహాన్‌పూర్‌లోని మా ప్రధానకార్యస్థానమునకు వ్రాసి అన్నివిషయములలోను సందేహానివృత్తి జేసుకొనవలెను. (అడ్వర్ టైజర్)

కొలదికాలముక్రిందట పండిత్ గాంగూర్ దత్ శర్మ వైద్యరూపమునకు, భవాల్ పూర్ నవాబుయొక్క మామగారను బలీఫాతుల్ యత్ మెహమ్మద్ ఖాన్‌గారిని జరిగిన సంభాషణను "దేశ ఉపకారిణి," యీపేరిట ప్రకటించినది. ఒక సుపరిచితుల్లో నాకు స్వల్పాలోచనలంగు వసించు మహాత్మ రత్నగిరి తనకు ప్రసాదించిన ఔషధమును పాంబాటున ఒకసారి పుచ్చుకొనెనియు, దానిఫలితంగా అతడు మూడు వివాహములను చేసుకొనెననియు ఖాన్‌గారు శర్మాజీతో నన్నట. శర్మాజీ ఆ మహాత్ముని దర్శించి సదరు ఔషధము యొక్క ప్రక్రియను తెలుసుకొనగలెను. మేముహాన్ యీ ఔషధమును ఆ ప్రక్రియ ప్రకారమే తయారుచేసి, నిరాశ పొందిన వేలకొలది వ్యాధిగ్రస్థులకు వాడితిమి.

దానిని వాడినవారు తమకు రెండుదినములలోనే గుణము, ఆరోగ్యము చేకూరినదని తెలియపర్చిరి. ఇంద్రియోత్పత్తి, నపుంసకత్వము, పాలిపోవుట, ఆకలి లేకపోవుట, ఉబ్బసము, దగ్గు, కంటిపార, రొమ్ముపడిశము, లివర్ అండ్ స్ప్లీన్ వ్యాధులు, అతిమూత్రము వగైరాలున్నూ, స్త్రీల ల్యుకోరియా వ్యాధికిన్ని రామబాణంవలె పనిచేయును.

పి. ఆర్. జే. యస్. ఏ. ఎం. ఐ. యస్. యి.; సూపరింటెండెంటు, పెరియార్ డాం జాయింట్ విల్లా(సుబ్రదాసు)యిహాళ్ శక్తిదాత వాడుటవల్ల వాటిమంగులలో తిరుగుల ఆపమ్మకము పోయినదని, కూడుకు 12 పాళీలు హెచ్చునని యు తెలిపిరి. రంగూన్‌లోని శ్రీ కె. దత్తగారికి చిరకాలముగానున్న పూల వ్యాధి పోయెను. గోపాల్, రాజకీ, బాల్ కంగ్, యీ ఔషధము మరణించుచున్న యొకని ప్రాణము కాపాడెనని తెలిపిరి. బరేలీయందలి ఆర్. యస్. గారికి అతి మూత్రవ్యాధి నిమ్మళించెను. ఆంధ్రదేశంలోని ఆర్. యస్. సందన్ గారు ప్రపంచయుద్ధదినితో సమానమైన ఔషధమును దీనితో సమానమైన ఔషధమును దీనిని వాడిచ్చిరి.

సైవారుగారు, కాశ్మీర్ యెక్సుగవర్నరు, కే. పి. సి కెంగ్ కుషిమహామ్మద్, రాజా బుల్‌మోర్ ఆఫ్ కాలిఫోర్నియా స్టేట్, మొదలగువారు మహాశక్తిదాతను పేనోళ్ళపొగడియున్నారు. దాని ప్రక్రియ మాపేరుతో ఇండియా గవర్నమెంటువద్ద రిజిస్టరుకాబడియున్నది.

తయారుచేయు విధము:—20 తు॥ స్వచ్ఛమైన ఉక్కుపాకి, 1 తు॥ స్వచ్ఛమైన తెల్లనాతి, 1½ గుమ్మ భీమసేని కర్పూరము ఘృతకుమారి రసంలో కల్పి నూరి 5 శేర్ల పిండకలతో పుటము వేయవలెను. దానిని ఒకగులాబి రాళ్ళ పట్కా, 1½ గుమ్మ భీమసేని కర్పూరముతో కల్పి నూరి మరల పైవలెనే పుటము వేయవలెను. మూడవసారి ఒకగులాబి రాళ్ళ చేసిన పాదరసము, 1½ భీమసేని కర్పూరము, మామచ్చేపి నూరి నాల్గవసారి ఒకగులాబి స్వచ్ఛమైన గంధకాన్లుపొరం, 1½ కర్పూర్ భీమసేని, మామచ్చేపి పుటము వేయవలెను. మరల పైనాల్గువిధములు తిరిగి నాల్గేసార్లు చేయవలెను. అనగా మంగళు మెత్తగు 16 సార్లు పుటము పెట్టవలెను గానిని ఎండబెట్టి, పరిపరి "ఇంద్రబాణు" చేసి, ఒక ఇనప పెనము మీద కాల్చి, "ఇంద్రబాణు" మరిని తీసివేసి, మందును మెత్తగానూ, తర్వాత ఒకసుండెలో పెట్టి భూమిలో లోతుగా పాతిపెట్టి నాల్గు మాసము లందిన పమక తీసికొనదగును ½ రతి, సాయంత్రం ½ రతి కొప్పున ఔషధమును రోగమునకు తగిన రీతిగా 40 దినములు సేవింపవలెను. ఇంక వివరములు తెలిసికొనదగోరు వారు రు 0-1-6 పోస్టు బిళ్లలు పంపుడు. 80 మెంతాలు (40 గోలీలు) రు 6-14-0 (ప్యాకింగు పోస్టేజీ వేర్చి). విశేషములు తెలిపి మాకు వ్రాసినగాను ఆర్డరుతోపాటు 12 పిల్లి పిల్లలు మరి యున్నట్లు ద్వారా గాని, లేక పోస్టల్ ఆర్డరు ద్వారాగాని పంపవలెను.

Thd Manager,
Shyam Chakra Karyalaya (Regd.)
No. 407, Cawapore (U. P.)
H. O. Shahjahanpur.

Our Agents —
1. Mr. Raghubir Singh,
Sri Guru Nanak Aushadhalaya
Dashasmed Ghat, Benares City.
2. Pt. Nathu Ram Sharma
Maharishi Ayurvedic Kryalaya
Khan Bazar, Delhi
3. Mr. C. J. Madappat
Roman Catholic Church,
Pappinseri
(P. O.) N. Malabar (S. I.)

మా ఔషధము పొలిచి [illegible] మందులను మోసపోవుదు

జాబులు యింగ్లీషులో [illegible]

నోటీసు

పశ్చిమగోదావరిజిల్లా కోర్టులో
O. P. 25/1945.

పిటిషనరు : నని శెట్టి వెంకటరెడ్డిగారు, సా॥ అంతర్వేది.

రెస్పాండెంట్లు 1. పోసూరి సత్యవతమ్మ, 2. యీ నీలకంఠం, 3. యీ సంగారావు

ఈ నెంబరులో మైనరు పోసూరి పుణ్యమాపె శ్రేయానకున్న మైనరు వాలూపు అన్నికిన్నీ గార్డియనుగా పిటిషనరు గాని లేదితరులను రెస్పాండెంటు గాని తగు వారిని అప్పాయింటు చేయించ వలసినదిగా పిటిషనరు పిటిషను బాధ్యులుచేసి వున్నారు. కావున యిందు ఆక్షేపణలు కలవారు రెస్పాండెంటు యినను యీ కోర్టు వారి నెదుట 28-7-1945 సం॥ తేదిని హాజరై ఆక్షేపణలు తెలుపుకోవలెను.

ఏలూరు 10-7-45 } కే. జగన్నాథాచార్యులు పిటిషనరు తరఫు అడ్వొకేటు.

ప్రకటన

చీపురుపల్లి తాలూకాలో యున్న, ప్రస్తుతము కోర్టు ఆఫ్ వార్డ్సు, మేనేజ్‌మెంటులో యున్న శిరిపురం జమీందారికి చెందిన మెరకగ్రామములు : 1 గోకర్ణపల్లి, 2 గోరింట, 3 వెంకటరాయునిగూడెం. 4 కోటిపల్లి, 5 చక్కపురం, 6 పిల్లలవలస, 7 దర్శకలు గ్రామములు, మొత్తముపైనిగా పేరు నేరుగా గాని అద్దెకు బకును. కొనదలచిన వారు పార్వతీపురం ఎస్టేటు కలెక్టరువారికి వ్రాసి తెలియగోరుట తెలుసుకొనవలెను

M. A. Rasheed,
Estate Collector, Parvatipur

సుప్రసిద్ధ పితాపుర వైద్యము

శ్రీ ధన్వంతరి ఆయుర్వేద ఔషధాలయం నంజు, నీరు, పాండు, దగ్గులు, అతిమూత్రం కాళ్లవాచుట. స్త్రీల కుసుమవ్యాధులు, మేహ మచ్చలు వీటికి ప్రత్యేక చికిత్సచేయుదుము,

డా॥ రాపర్తి గంగారాయుడు & సన్స్
బ్రాంచెస్. శ్రీరామా వైశ్య సత్రం, గుంటూరు
గాంధిచౌకు, తెనాలి.

బిడ్డ తన స్నేహితుడైన ఉడ్ వర్డ్స్ గ్రైప్ వాటరును తానుగా తెలుసుకొను చున్నది

WOODWARD'S GRIPE WATER

keeps baby well

"పాములతో పోరాడు" సర్పగలదే అసలైన వుడ్‌వర్డ్సు గ్రైప్‌వాటర్. కాబట్టి తమ బిడ్డల క్షేమంకోరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను.

I-WW110-117 TEL W. WOODWARD LTD. LONDON, ENGLAND.



టీ వేళ — హిమాలయ ప్రాంతములో

ఉత్తర హిందూస్థానమునకు గోకవలె నున్న హిమాలయపర్వత లోయలలో కరిగపైన రోడ్లు నిర్మింపబడినవి. ఇచట నివసించు జనులు శ్రేష్ఠమైన ఉన్ని, పండ్లు, కలిగిన సమప్రదేశములకు, రంగరాడిదలమీద తీసుకొని పోయి అమ్మివేసి వస్తుంటారు.

పేదవిలో ఈ ప్రదేశములలో ప్రయాణము యాత్రికుల గుంపు దాటుచే ఎండిపోవును. వర్షకాలములో వర్షము మనుకుడు, కాబట్టి అంటు అందియా పేడి తేనీటిని త్రాగుదురు. అందువల్ల మార్గాయాసము నష్టి నమ్యస్థానము చేరిన వెంటనే యాత్రికులు తాజాగా ఉత్సాహముతో నుందురు.

ఈ పర్వత ప్రాంతాలలో నున్నవారు ఎలు పంచదార కలిపి యేయాదుగా నున్న తేనీటిని త్రాగుదురు. హిమాలయపు పూర్వప్రదేశముల లోని వారు తేనీటిని త్రాగుచున్నలు కష్టపోయి చేయుటకి బాదుగాటి గింజలు కలిగి వుండుటకు అవసరపడి యుండును. అయితే ఇతర ప్రాంతము లలో నివసించి తేయ వారి గిన్నెల మరియోనందురు

ఉత్తరప్రదేశపు పర్వతములలో హిమాలయ ప్రాంతములందు పెట్టి బ్రూక్ బ్రాండ్ టీ వుండును.

బ్రూక్ బాండ్

"రెండాకులు. ఒకచిగురు."

వేవెల్ ప్రతిపాదనలు

జిన్నాపై ఖరిపై లండన్ టైమ్సు వ్యాఖ్య

లండన్, జులై 10: వైస్రాయి ప్రతినిధి సూచించిన నూతన కార్యనిర్వహణకు సభ్యుల జాబితాను పంపమని ముస్లిం లీగు నిరాకరించిన విషయమును నేడు బ్రిటిష్ వార్తాపత్రికలన్నియు పెద్దవార్తలు కలక్రింద ప్రచురించినవి.

సిమ్లా సంభాషణలను పురస్కరించుకొని టైమ్సు యిట్లు వ్రాయుచున్నది. సంభాషణలు భగ్నమైనందుకు, బ్రిటిష్ వారికి కలుగునష్టముకంటె కేటాయించిన భారతరాజకీయ పక్షములకే యెక్కువ నష్టము కలుగునని గాంధీయులలో అభిప్రాయము కల భారతీయులు గ్రహించుచున్నారు. బ్రిటిషు యేతర భారతరాజకీయ నాయకుల భావములు గతివాదములో సంపూర్ణముగా మారినవి. బ్రిటిష్ ప్రజలు అధికారమును పట్టుకొనగ ప్రాకులాడు ఉద్దేశ్యము కలవారుగాక, ప్రతిష్టంభనమును పరిష్కరించుటకును, భారతదేశ స్వాతంత్ర్యమునకు తోడ్పడుటకును నిజముగా వాంఛించుచున్నారని నమ్మకము నేడు భారతీయులలో ప్రబలియున్నది. ఈ విధంగా యేర్పడిన విశ్వాసము ఆంగ్ల-భారత సంబంధములలో నూతనమును, ఇప్పటికంటె యెక్కువ సుఖప్రదమును అగు శకమునకు అంకితార్పణగా వుండవచ్చును. వివిధపక్షములవారిని కలియదీసికొనివచ్చుటకు, బలవంతంగా మోపబడిన పరిష్కారం మినహా, తక్కిన ఉపాయముల నన్నిటిని తాము అవలంబించెదమని బ్రిటిష్‌వారు స్పష్టము చేయుచుండవలెను. బలవంతంగా అంటగట్టిన పరిష్కారమువల్ల ప్రయోజనము వుండదనుట నిశ్చయము.

జిన్నా విపరీత వైఖరి

బ్రిటిషువారి ప్రతిపాదనలు పని జరుగుటకు ఆధారభూతమైనవిగా ఉన్నవని ప్రస్తుతమునకు అన్ని రాజకీయ పక్షముల వారును అంగీకరించియున్నారు. రాజప్రతినిధి సూచించు యేమహమ్మదీయుని పేరైనను లీగువారి ఆమోదము పొందినదిగా వుండవలెనని లీగు పక్షము వారన్నారు కోరుచున్నారు. ఇది విపరీతవైఖరి. ఒక ముహమ్మదీయుడు నూతన ప్రభుత్వములో సభ్యుడుగా నుండి పని కాంగ్రెస్‌వారు భావించినంతవరకు త్రాగుడు అతడు ముహమ్మదీయుడు కాకపోవుటవల్ల ప్రమాదము. ఇప్పుడేర్పడు ప్రభుత్వములో ప్రాబల్యము ఉన్నయెడల సాకి స్థానసమస్యతో సంబంధము కలిగి స్థిరమైన భవిష్యత్ రాజ్యాంగ విధాన నిర్మాణములో గూడ తమకు ప్రాబల్యం వుండునను నమ్మకమే యిందుకు కారణమైయుండవచ్చును. ఇది కేవలము భ్రమ. దానిని యిదివరకే వేవెల్ ప్రభువు తొలగించియున్నాడు. అయినప్పటికి, యిట్టి భవిష్యత్తుకు సంబంధించిన భయములు, ఇప్పుడు అందరు అనుకూలభావమున పనిచేయు ఆశను భగ్నము చేయకుండుటకు గాను యిప్పుడు చేయదలచుచున్న యేర్పాట్లు కేవలము తాత్కాలికమైనవని యింకొకసారి అధికారరీత్యా నొక్కి చెప్పవలెను. నిక్కచ్చియైన లెక్కల దామాసాలకు విపరీత ప్రాముఖ్య మొసంగకుండా వివిధ సంఘముల ప్రతినిధులతో కూడిన సమర్థమైన ప్రభుత్వమును భారతదేశములో యేర్పరిచినప్పుడే అందరు అనుకూల భావమున పని చేయుటకు అవకాశ మున్నట్లు కనిపించుచున్నది.

ప్రస్తుతమునకు భారత దేశాభివృద్ధి వ్రాతి పూర్వకముగా లేని రాజ్యాంగ విధానముపై ఆధారపడి యుండునని గత మే మాసములో చెబిన్‌గారు చెప్పిన మాటలో చాల అర్థమున్నది. సున్నితమైన న్యాయశాస్త్ర పారిభాషిక పదములు ఒకంబడికకు దారి జూపుటకు బదులు, విభేదములకు దారి జూపునని ఆయన చెప్పెను. మాము పంపు కార్యనిర్వహణ సభ్యుల జాబితాలలో యితరపక్షములలో తమ కత్యంతాభిమాన పాత్రులగు వారిపేర్లను గూడ చేర్చవలెనని రాజప్రతినిధి గావించి యుండిన సూచనకు గూడ ఈ నమ్మకమే ఆధారమగుట నిస్సంశయము.

భిక్షుక మహాసభ

బెజవాడ అన్నదాన సమాజం కార్యదర్శి అయ్యంకి వేంకటరమణయ్యగారు బెజవాడనుంచి యిలా వ్రాస్తున్నారు: ప్రమోదర సంవత్సర జులై 18, 19 తేదీలలో మధ్యాహ్నం 1-30 మొదలు 4వరకు బెజవాడ అన్నదాన సమాజంలో ఆంధ్ర రాష్ట్ర ప్రథమ భిక్షుకమహాసభ జరుగును. సభా ప్రారంభకులు సంగంపాటి లక్ష్మీ నృసింహసోమయాజులుగారు. అస్వస్థతవలన మారంపూడి శ్రీహరిరావుగారు. రెండు రోజులు భిక్షుకులు బాబ్బిలికథ, బాలనాగమ్మకథ మొదలైనవి చెబుతారు. భిక్షుక సమస్యను గురించి ఉపన్యాసాలుంటవి. ఆధ్యాత్మిక, రాజకీయ భిక్షువులు కూడా వచ్చి ఆర్థిక భిక్షుకుల తరఫున పోరాడుటకు తోడ్పడవలెను.— ఈ మహాసభ ఆహ్వానసంఘాధ్యక్షులు అయ్యంకి వేంకటరమణయ్యగారు.

బందీల విడుదల

బారువసభ మనవి

దుక్కా సూర్యనారాయణ రెడ్డిగారి అధ్యక్షతన బారువులో బహిరంగసభ జరిగినది. వెంటనే గౌరులచ్చన్నగారిని, పల్లారాజులురెడ్డిగారిని విడుదలచేయవలెనని మద్రాసు ప్రభుత్వాన్ని కోరుచూ సభవారు తీర్మానించారు.

సోంపేట తాలూకాలో రెండుకేసుల నుంచి కాందిశీకులకు ప్రభుత్వమువారు భత్యాలివ్వవలసినందుకు చింతించారు.

ప్రకాశం నిధికి ప్రజలు యథాశక్తి విరాళ మివ్వవలెనని కోరినారు.

విశాఖ కస్తూర్బానిధి సంఘం

విశాఖపట్నం కస్తూర్బా నిధి సంఘం రాష్ట్రీసంఘ కార్యదర్శి దుర్గాబాయిగారి అధ్యక్షతన జూన్ 22 సమావేశమైనది. పి. యల్. యన్. రాజు, పి. స్వామిబాబు, పి. వీరభద్రస్వామి, కె. వి. లక్ష్మిగారలు (సంఘసభ్యులు) హాజరైనారు. జె. వి. లక్ష్మిగారినిసంఘ కార్యదర్శినిగా ఎన్నుకున్నారు. జిల్లాకు లభ్యమైన నిధి మొత్తంలో 7% రాష్ట్ర కోటాపోను 5% జిల్లా ఖర్చులకును ఇవ్వ నిశ్చయించారు. కచ్చేరిపని చేసేనిమిత్తం ఒకామెను నియమించ నిశ్చయించారు. రాష్ట్ర శాఖ శివరామానికి వి. తిమ్మాబాయమ్మ, బి. నారాయణమ్మ, సాకేటివరహాలమ్మ, కె. జ్యోతిబాయిగార్లను తరిషీదయేనిమిత్తం పంపదలచారు.

ఆంధ్ర జాతీయపక్ష వార్షికోత్సవం

జడ్చర్లరావుపేట (నైజాం) లో ఆంధ్రజాతీయపక్ష వార్షికోత్సవం కోరగలై జులై 8 న హైదరాబాద్ స్టేట్ కాంగ్రెస్ నాయకులు స్వామిరామానంద తీర్థగారును, నిజాం రాష్ట్ర జాతీయ ఆంధ్ర మహాసభాధ్యక్షులు మందుముల నరసింగరావుగారును వచ్చారు. రాత్రి 2 గంటవరకు కేంద్ర కార్యకర్తల సమాలోచనలు జరిగినవి.

ఒరిస్సాలో ఆంధ్రులు

అనకాపల్లి, జులై 9: ఆర్యవిద్యాపీఠంవారు జొన్నలగడ్డ సత్యనారాయణమూర్తిగారి అధ్యక్షతన జులై 8 న శారదా గ్రంథాలయ శాలలో సభచేసిరి. ఉపన్యాసముల అనంతరం సభవారిలా తీర్మానించారు. ఉత్కళ శాసనశ్వవిద్యాలయంలో తెలుగుభాషకు స్థానం లేకుండా చేస్తూ ఒరిస్సా సెనేటులో ప్రవేశపెట్టే తీర్మానము ఆంధ్రుల సర్వనాశానికి కారణమౌతుందని నమ్ముతూ ఈ ప్రయత్నాన్ని తీవ్రంగా గర్హించారు. తీర్మానం నిరాకరించవలసిందని సెనేట్‌వారిని ప్రభుత్వంవారిని సభవారు కోరినారు.

పీపుల్స్ ఎసోసియేషన్

నంద్యాల, జులై 9. పౌరాణం రామచంద్రయ్యగారి అధ్యక్షతన స్థానిక పీపుల్స్ ఎసోసియేషన్ సభ్యుల సమావేశం జరిగినది. యన్. నరసింహారావులుగారు అధ్యక్షులుగను, ఆల్వకొండ రామగిరిరావుగారు కార్యదర్శిగను, కె. నరసింగరావు, జి. వెంకటరెడ్డి, కె. చెంచిరెడ్డి, టి. వి. సుబ్బయ్య, డాక్టర్ ఏ సుబ్బనంగార్లు కార్యనిర్వహణ సభ్యులుగను ఎన్నిక అయినారు

కాంగ్రెస్ ప్రచారానికి వారపత్రిక

ఏలూరు, జులై 7. ఆంధ్ర రాష్ట్రీయ కాంగ్రెసు కార్యసంఘంవారు 6 రాత్రి వి. యల్. సుందరరావుగారి అధ్యక్షతను సమావేశమై రాష్ట్రంలో కాంగ్రెసు ఆశయములను ప్రచారంచేసే నిమిత్తం వారపత్రిక పెట్ట నిశ్చయించారు. అందుకు 20 వేల రూపాయలు వసూలుచేయదలచి వల్లభనేని కాశీ విశ్వనాథంగారు కోశాధికారిగా ఉపసంఘం ఏర్పాటుచేశారు.

వేద పీఠవుత్సవము

బందరు, జులై 6: వేద పీఠోత్సవమును, శ్రీ॥ శ్రీ॥ ఆత్మూరి లక్ష్మీ నృసింహ సోమయాజులుగారి సాంవత్సరీకోత్సవమును ఉదయం కంచర్ల రామబ్రహ్మంగారి అధ్యక్షతన లక్ష్మీ నృసింహ సోమయాజి వైశ్య సమాజ భవనంలో జరిగినది. కురిచేట రంగనాయకమ్మ, కూరాకుల గోపాల కృష్ణమూర్తి, మెంబోతు నారాయణ మూర్తిగారలు ఉపన్యసించారు. సభాధ్యక్షుడు సమాజ భవనంలో శ్రీ॥ శ్రీ॥ దారా శివరావుగారి పటాన్ని నెలకొల్పి చేశారు.

పారిశ్రామిక పాఠశాల

నంద్యాల, జులై 9 నంద్యాల పురపాలకసంఘ సమావేశం వైస్ చైర్మన్ రాజా పెద్ద సుబ్బరాయుడు చెట్టిగారి అధ్యక్షతను జరిగినది. మ్యునిసిపల్ హైస్కూలులోని అయిదవ తరగతిలో రెండు సెక్షన్లు ఆరవతరగతిలో మూడు సెక్షన్లు పెట్టుటకును అయిదవతరగతిలో హిందీని తప్పనిసరిగా పెట్టుటకును నిశ్చయించారు. పారిశ్రామిక పాఠశాల పెట్టవలసినదిగా మద్రాస్ ఇండస్ట్రియల్ డైరెక్టరును కోరారు. ఆదిఆంధ్ర ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ప్రతి మధ్యాహ్నం ఉచితంగా భోజనం పెట్టుటకు తీర్మానించారు

ఏలూరుసంఘటన

మరి 6 గురి అరెస్టు

ఏలూరు జులై 11 : జులై 5 న బళ్లారులోని కూరగాయల గుడికాణాలవారిపై జరిగిన దాడి సందర్భమున పోలీసువారు తాడి అప్పలస్వామి, టి. రాములు, ఏ. మరిడయ్య, మోర్త సర్యనారాయణ, కర్రం సింహాచలం, పొన్నాడ అప్పారావు అను వారిని అరెస్టుచేశారు. అంపరిని సభలోడివి జనలో మేజిస్ట్రేట్ ఎదుట హాజరుపరచగా పదిరోజులు రిమాండునందుండుటకు ఉత్తర్వు చేయడమైనది.

హుబ్లిలో తెలుగుపాఠశాల

రైల్వేఉద్యోగిసంఘపాలకవర్గమువారు జులై 2 సాయంత్రం 7 గంటలకు గవర్నమెంట్ ఇండియన్ రైల్వేఇన్‌స్టిట్యూట్‌లో తెలుగు ప్రాథమికవారశాల ప్రారంభించారు. ఆరంభసభ పి. యస్. కిరోరీగారి అధ్యక్షతన జరిగినది. విద్యార్థులు పాడినతర్వాత నిత్యానందంగారు పాఠశాల కథ చెప్పారు. హుబ్లిలో 1500 తెలుగు కుటుంబాలున్నవి. నడుపుకునే యీడు తెలుగు పిల్లలు 2000 మంది ఉన్నారు. తెలుగులో చదువు నేర్పేబడిలేక పోయినది. రైల్వేశాఖలో ఇక్కడ తెలుగువారు అధికంగా పనిచేస్తున్నా రైల్వేవారు ఏమీ చేయరైరి. ప్రభుత్వమువారూ ఉపకారం చేసినది లేదని చెప్పారు.

కర్ణాట హరిజనసంఘాధ్యక్షుడు యస్. కె. ఘట్కేగారు ఉపక్రమిస్తూ తెలుగువారలస్థితికి విచారించారు. ఇప్పటికైనా ఈప్రయత్నం జరుగుతున్నందుకు హర్షించారు. తెలుగు ఉద్యోగులు ఇలా స్వయంగా విద్యాభ్యాస సౌకర్యాలు చేసికొనటం చూచైనా రైల్వేశాఖవారు, ప్రజాసంస్థలవారు, వర్తకులు సహాయం చేయవలెనన్నారు. ఘట్కేగారు స్వయంగా రు. 25 లు విరాళమిచ్చారు.

సభాధ్యక్షుడు, కిర్బీగారు శంకరపోషణకు అన్నంలాగా బుద్ధిపోషణకు విద్య అవసరమన్నారు. పాలకవర్గం వారిని యీ ప్రయత్నానికి అభినందించారు. స్వయంగా రు. 25 లు విరాళమిచ్చారు.

లేబర్ ఇన్‌స్పెక్టర్ డిక్స్టిల్‌గారును, యన్. యల్. ఉపాధ్యాయిగారును ఉపన్యసించారు.

నిత్యానందంగారు విచారకు సభాధ్యక్షునికి సభకు వచ్చినవారికి ధన్యవాదాలు చెప్పారు. ఇప్పటికి 125 మంది విద్యార్థులకు నాలుగైదు వాకలలో చదువు చెప్పుచున్నాము. సరిగ్గా భవనం ఆవశ్యకమన్నారు. అంతతో సభ ముగిసినది.

నెహ్రూవద్దకు మైసూరు సంస్థాన కాంగ్రెసు రాయబారం

సిమ్లా, జులై 11

మైసూరు సంస్థాన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ యస్. నిజలింగప్ప, కే. టి. భాష్యం, యస్. సంజీవయ్య, బి. ఎన్. గుప్తా (సభ్యులు) గార్లు యీదినం పండిత జవహర్‌లాలు నెహ్రూగారిని కలుసుకొని మైసూరు సంస్థాన కాంగ్రెసు వ్యవహారాలనుగూర్చి చర్చించారు. (అ. ప్రె.)

పడుచులకు ఇంతకన్న మంచి తరుణము మరెప్పుడు లభింపజాలదు



పురుషునివలె స్త్రీ కూడా ఇంకొకరి మీద ఆధారపడకుండయుండి వానివలె సమర్థతో పనిచేయుచు తనకు తానే కాకుండ ప్రపంచమునకు కూడా రుజువుపరచుటకు అనేక విధములైన పనులున్నవి. నేడు వేలకొలది స్త్రీలు చక్కని నావిక మరియు సైనిక యూని ఫారంలలో ఈ కార్యములను నెరవేర్చుచు విజయము త్వరలో చేకూర్చుటకు సహాయపడుచున్నారు. వివేకవంతు లెందరో స్త్రీల సహాయక దళములో చేరుటకు కారణము భావి భారతము ఔన్నత్యమునకు అత్యావశ్యకరమైన భారత-నారీమణుల జ్ఞానోదయమునకు పాటుపడుటకు ఇదే మంచి తరుణమని గ్రహించి తమకై నిర్ణయించబడిన పనులను సమర్థతో చేయుచున్నారు. వీరు తమ పనులనుచేయుచు సంపాదించిన జ్ఞానము భారత పారిశ్రామిక మరియు సాంఘిక అభివృద్ధికి ఎక్కువగా తోడ్పడునని వర్తక నిపుణులు చెప్పుచున్నారు. కాబట్టి స్త్రీల సహాయకదళము యొసగిన ఈ మంచి తరుణమును పోగొట్టుకొనకుడు. ఈ దళములో చేరుటకు, నిర్ధరించుటకు పూర్వము ఈ దళముయొక్క పూర్తి వివరములను ఈ క్రిందకనుబరచిన ఏ W.A.C.(I) స్త్రీ రిక్రూటింగ్ ఆఫీసు నుండియైనను లేదా ఏ W.A.C.(I) యూనిట్ కమాండర్ నుండియైనను తెలుసుకొని దళములో చేరుడు.

డి. టి. ఆర్. ఓ., డబ్ల్యు. ఏ. సి. (1) కబ్బాన్ రోడ్, బెంగుళూరు.
ఎ. టి. ఆర్. ఓ., డబ్ల్యు. ఏ. సి. (1) 3/18, మౌంటు రోడ్, మద్రాసు.
ఎ. టి. ఆర్. ఓ., డబ్ల్యు. ఏ. సి. (1) C/o అడ్జుటెంటు సెంట్రల్ రిక్రూటింగ ఆఫీసరు, బొగడా బిల్డింగు, రైల్వే స్టేషను రోడ్, సికింద్రాబాదు.
డి. ఎ. టి. ఆర్. ఓ., డబ్ల్యు. ఏ. సి. (1) C/o అడ్జుటెంటు సెంట్రల్ రిక్రూటింగ ఆఫీసర్, ట్రిప్లికేన్ రోడ్, కోయంబుత్తూరు
డి. ఎ. టి. ఆర్. ఓ., డబ్ల్యు. ఏ. సి. (1) C/o అడ్జుటెంటు సెంట్రల్ రిక్రూటింగ ఆఫీసు, మధుర రోడ్, తిరుచునాపల్లి.

* స్త్రీల సహాయక దళము (ఇండియా) *

79 సంవత్సరములనుండి మోటారుకార్లు ఏ తొందరలేక మృదువుగా నెక్కుటకు తోడ్పడిన పెట్రోలియమ్ సంబంధమైన తయారింపుల చిహ్నములు.

STANDARD-VACUUM OIL COMPANY
(The Liability of the Members of the Company is Limited)

Copyright Standard-Vacuum Oil Company

రా జా స్నో

మొటిమలు లేకుండాచేసి ముఖలావణ్యము పెంపొందించును.

రా జా స్నో హెయిర్ ఆయిల్

మెదడుకు చల్లదనము చేకూర్చును. పట్టుపంటి మెత్తని కురులను పెంచును.

వెంట్రుక సత్వరమే రాయల్ ఇండియన్ వైమానిక దళమునకు సహాయక ఉద్యోగులు

నాన్ కమిషన్డు ఆఫీసర్లకు రాయల్ ఇండియన్ విమానదళములవారు ఒక క్రొత్తగాను తెరచిరి. ఇందులో పొందగలుగు శిక్షణ, అనుభవములు విజయవంతమగు సివిల్ జీవనము గడుపుటకు లాభదాయకముగానుండును. రాయల్ ఇండియన్ విమానదళములోని సహాయక ఉద్యోగులబాధ్యత ఇది— భారత వైమానికుల యోగక్షేమములను చూచు వ్యవహారములందు కమాండింగ్ ఆఫీసరులకు సహాయపడుట. యుద్ధానంతరము రాయల్ ఇండియన్ విమానదళపు శాఖలలోనుండనవసరము లేనివారు గవర్నమెంటు ఉద్యోగమును సంపాదించుటకు అవకాశములకలవు. ఏలయనగా, సైన్యములో పనిచేయువారి నిమిత్తము ప్రభుత్వము అనేక యుద్యోగములను రాసియుంచుచున్నది.

యోగ్యతలు

విద్య: ఇండియన్ యూనివర్సిటీలో బి. ఏ. ప్యాసయి యుండుట కనీసపు యోగ్యత. వయస్సు: 20–38 సంవత్సరముల మధ్య. ఆరోగ్యము: వైద్య పరీక్షలో తగినట్లుగాయుండి, ఏ వ్యాధులు లేకుండ యుండవలెను. హోదా: అభ్యర్థులు 2-వ క్లాసు ఎయిర్ క్రాఫ్టమన్‌గా తీసుకొనబడుదురు. తదనంతర యాక్టింగు పార్లెంటు హోదాకు ప్రమోటు చెయ్యబడుదురు. శిక్షణ ప్రారంభమగుటకోడనే జీతము ఇయ్యబడును. జీతములు: యాక్టింగు పార్లెంటుకు నెలకు రు. 115 లు. ఫ్లయిట్ పార్లెంటుకు నెలకు రు. 130 లు. వారంట్ ఆఫీసరుకు నెలకు రు. 200 లు. సౌకర్యములు: సహాయక ఉద్యోగులందరకు భోజనము, దుస్తులు, బసఉచితము, వైద్యము ఉచితము, రాయల్ ఇండియన్ వైమానికులకు ఇవ్వబడు ఇతరసౌకర్యములన్నియు ఇయ్యబడును.

దరఖాస్తు చేయు విధము

సమీపములోని రిక్రూటింగు ఆఫీసులో అడుగుటగాని, వ్రాసి తెలుసుకొనుటగాని చేయుడు.

రిక్రూటింగు ఆఫీసుల పట్టిక యిది:—

మద్రాసు : పురుసైటు లైన్స్ మౌంట్‌రోడ్, పోస్టు.
బెంగుళూరు : కుబ్బాన్‌రోడ్.
తిరుచినాపల్లి : మధుర రోడ్.
బెజవాడ : బందరు రోడ్.
వెల్లూరు : 15 ఆఫీసర్స్ లైన్స్.
మైసూరు : గాంధి స్క్వేర్.

AAA 1491

సురజీ ముల్ వజ్రములు

313, ఎస్ప్లనేడ్, మదరాసు.

"విద్యార్థి కాంగ్రెసులో చేరండి"

కాళేశ్వరరావుగారి ఉద్బోధ

బెజవాడ, జులై 9: ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసు ఎసెంబ్లీ విద్యార్థి ఉపసంఘ అధ్యక్షులు అయ్యదేవర కాళేశ్వరరావు గారు యిలా ప్రకటన చేస్తున్నారు:

ప్రస్తుత విద్యార్థులు భావి భారత భాగ్యవిధాతలు, స్వతంత్ర భారత నేతలు. విద్యార్థులను మహాత్మాగాంధి నాయకత్వమునను కాంగ్రెసు ఆదర్శముల ప్రకారమును శిక్షణానుసారమున్న త్రివర్ణ పతాక చ్ఛాయను గాంధిగారి నిర్మాణ కార్యక్రమము ద్వారా మన జాతీయ పునర్నిర్మాణములో తరిలీయుటకు చేయుట మే విద్యార్థి కాంగ్రెసుయొక్క ఆశయము. కావలి విద్యార్థులందరును విద్యార్థి కాంగ్రెసులోనే సభ్యులుగా చేరవలెనని కోరుచున్నాను.

విద్యార్థుల అధ్యక్షునిఅరెస్టు

22 తేదీ నిరసన దినం

అఖిలభారత విద్యార్థి కాంగ్రెసు ఆక్టింగు అధ్యక్షుడు శ్రీ రవీంద్రవర్మగారు యిట్లు వ్రాస్తున్నారు:—శ్రీ రామసుమరు సుక్లగారు, అ. భా. విద్యార్థి కాంగ్రెసు అధ్యక్షుని పంజాబు ప్రభుత్వంవారు అరెస్టుచేసిరి. ఇండియాలో విద్యార్థులందరికి ఈవార్త కష్టం కలిగించక మానదు. సుక్లగారు అధ్యక్షునిగ తమ విధినిర్వహించుటకు మామూలు పనివారి పంజాబు వెళితే రాకూడదని అధికారులు అరెస్టు చేసిరి. ఇండియాలో స్టూడెంటు కాంగ్రెసు మామూలు చర్యలవల్ల దేశంలో శాంతికి భంగం కలుగదు గాని, ఉద్యోగుల యిష్టి అనవసరపు చర్యలవల్ల కలుగును. మా కాంగ్రెసులో నున్న 2,87,000 సభ్యులతరఫున, ఈప్రభుత్వ చర్యను నిరసనం తెల్పుచు సమ్లలో చేరియున్న దేశనాయకులు పంజాబు ప్రభుత్వపు అన్యాయ చర్యను గమనింతురుగాక. ఇండియా అంతట ఈ అరెస్టుకి నిరసనం తెల్పు సభలు ప్రబోధాలు జులై 22 తే జరుపగోరెదను.

కీ॥ శే॥ భాస్కర్ల ఈశ్వరుడుగారు

డా॥ తోలేటి జోగయ్యగారు ఇలా వ్రాస్తున్నారు:

శ్రీ భాస్కర్ల ఈశ్వరుడుగారు 48 ఏట అకస్మాత్తుగా కాలం చేశారు. వీరు చిన్నప్పటినుంచి కళావంతుల సంఘానికి సేవచేస్తూన్నారు. సంఘములో యింక కళంకమున్నందుకు ఒక్కొక్క పుడుకు బిగించెకేవారు.

1921 లో గుద్దరు ఉద్యమానికి తోడైనారు. నాటినుంచి అంత్యక్షణం వరకు ఖద్దరుదీక్ష వీడలేదు. 1932 లో జైలు ఇండియన్ లీగ్ ప్రచారంలో వీరు నర్సాపురం వీధులలో జాతీయపతాకం పుచ్చుకొని తిరుగుచుండగా పోలీసువారు చేసిన లాఠీచార్జీ దృశ్యము చరిత్రాత్మకమైనది. అప్పుడే వీరి మర్మావయవములకు దెబ్బ తగిలినది. నాటి పర్యవసానమే చివరకు ప్రాణాంతకమైనది.

వీరు బోర్డు ఎలిమెంటరీ పాఠశాలలో ఉపాధ్యాయులుగ ఉండేవారు. 1940 లో ఉద్యోగం వదిలి సత్యాగ్రహం చేశారు. జైలులో ఉండగా కుమార్తె మరణించింది. 1942 కారావాసం చేసి ఇంటికిరాగా 15 ఏండ్ల కుమారుడు మరణించాడు.

వీరి కళత్రము, ఏకపుత్రుడు, బంధుమిత్రులు విదేశగుబంధంలో ఉన్నారు. వీరి ఆత్మకు భగవాన్డు శాంతికొసగుగాక.

శ్రీ కొమ్మారెడ్డి సూర్యనారాయణగారు ఇలా వ్రాస్తున్నారు:

శ్రీ భాస్కర్ల ఈశ్వరుడుగారు 1930 లగాయితు కాకినాడకు వెళ్లుచూవచ్చి లాఠీచార్జీలకు గురియైన దేశభక్తులు వారి కుటుంబీకులు శ్రీ చంద్ర భాస్కరరావు గారికి సానుభూతి తెలుపుచున్నాను.

శ్రీ భాస్కర్ల రామచంద్రరావుగారు ఇలా వ్రాస్తున్నారు.

వీరు కళావంతుల సంఘ సంస్కరణకై పడినపాట్లు ఇన్ని అని చెప్పనలవికాదు. అందుకై వీరొక పత్రికను కూడ కొంతకాలం నడిపారు. వీరి మృతి మా సంఘానికి కాక కాంగ్రెసుకు కూడ తీరనిష్టము.

ఏలూరు, జులై 8: ఈ నవంబరు నెలలో ఉన్న నాయుడుగూడెంలో బందరులను మాంపచ్చిన శ్రీ భాస్కర్ల ఈశ్వరుడుగారు నిన్న కాలంచేశారు. కొద్దిగా జ్వరపడి అకస్మాత్తుగా చనిపోయారు.

వీరు 1932 సత్యాగ్రహంలోనే తత్ఫలితమై 3 సార్లును కారాగారశిక్ష అనుభవించారు. జైలు జీవితము, లాఠీచార్జీలవలన వీరి ఆరోగ్యం చెడిపోయినది.

వీరు ఆంధ్రకాంగ్రెసు ఎసెంబ్లీ సభ్యులు — స్త్రీ కళావంతుల సంఘ కార్యదర్శిగా వీరు చేసిన సేవ [illegible] 1934 [illegible] బందరులో జరిగిన 9 వ ఆంధ్ర రాష్ట్ర కళావంతుల మహాసభకు వీరు [illegible] వహించారు. వీరి [illegible] శ్రీ భాస్కరరావుగారు — [illegible] కాంగ్రెసు కార్యదర్శిగా ఉన్నారు.

అచ్చుపనివాళ్ల మహాసభ

తెనాలి, జులై 10 ఆంధ్రరాష్ట్రంలోని అచ్చుపనివారల మహాసభ పిల్లల మర్రి వేంకటేశ్వర్లుగారి అధ్యక్షతన సత్యనారాయణటాకీస్ హాలులో జరిగినది. ఆ మూలిల్లలనుంచి 60 మంది ప్రతినిధులు వచ్చారు.

రావి సత్యనారాయణచౌదరిగారు సభ ప్రారంభించారు. పులుపుల శివయ్యగారు రాజకీయ ఉపన్యాసం చేశారు.

తీర్మానములు

దినసరి 8 గంటలపాటు పని రివాజుగా ఉండవలెను, అదనంగాచేసే పనికి రోజు కూలి యివ్వవలెను; జీతంమీద ఒక మాసమున్ను, సస్పెండ్ 15 రోజులున్ను సెలవ ఉండవలెను; యూనియనును అంగీకరించవలెను; పనివారికి లేదరి రు 16 లుకరువు భత్యం యివ్వవలెను; అన్నిశాఖలలోని పనివార్లకు జీతం ఒకేపద్ధతిని ఉండవలెను; మొదట్లో కనీసం రు 30 లు జీతంయిచ్చి సాలుసరి రెండు రూపాయల వంతున పెంచుచూ రు 60 ల వరకు ఇవ్వవలెను; చక్రం తిప్పేవారికి రు 20 నో మొదలు పెట్టి సాలుసరి ఒక రూపాయి వంతున పెంచుచూ 30 వరకు ఇవ్వవలెను;— అని తీర్మానాలు చేశారు.

రాష్ట్రంలోని అచ్చుపనివార్ల సంఘానికి బి. అప్పారావుగారిని అధ్యక్షునిగను, ఇ. తాతయ్య, ఎ. నరసింహారావుగార్లను ఉపాధ్యక్షులుగను, యల్. జోగారావుగారిని ప్రధాన కార్యదర్శిగను, జి. అప్పలస్వామి, జి. జయరాంగార్లను సహాయ కార్యదర్శులుగను, యన్. వేంకటేశ్వర్లుగారిని కోశాధికారిగను, కొందరిని సభ్యులుగను సభవారు కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు

శ్రీ జెజవాడవారు 'అచ్చుపనివాడు' అనే సాలుగం ప్రదర్శించారు.

ఆంధ్ర మోటర్ యూనియన్లకాంగ్రెస తీర్మానాలు

గుంటూరు, జులై 10: షేక్ హిస్సాముద్దీన్ గారు ఆంధ్ర రాష్ట్ర మోటర్ యూనియన్స్ కాంగ్రెసు రెండవ మహాసభ అధ్యక్షుల వహిస్తూ యుద్ధానంతరం మోటార్ల యజమానులు ఎదుర్కొనవలసిన ఉండే పరిస్థితిని సూచనగా తెలిపారు. 20 మంది హాస్పిటల్ ఆపరేటర్లు కంపెనీలుగా ఏర్పడవలసే మద్రాస్ ప్రభుత్వపు పన్నుల్ని [illegible] చేసారు. ఆలిండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెసు పని విధానాలు తోడ్పడగలవని అన్నారు.

మద్రాస్ మోటర్ డ్రైవర్స్ ఎసోసియేషన్ కార్యదర్శి యం. సీతారామనాయుడుగారు, జెజవాడ హిందూస్థాన్ ట్రాన్స్‌పోర్టు కంపెనీకి చెందిన టి. వి. సుబ్బారావుగారును మోటార్ యూనియన్ సాధక బాధకాలను గూర్చి ఉపన్యసించారు.

సభవారు యీ తీర్మానాలు చేశారు మోటారు బండ్లపై మద్రాస్ ప్రభుత్వం విధించే పన్ను ఇతర రాష్ట్రాలలోలాగా తగ్గించగోరినారు.

పనివారల పరిస్థితులు విచారించి ఒకే రకపు జీతాల పద్ధతిని, ఇతర సౌకర్యాలను కలిగించడానికని కార్యవర్గం ఘనవారు ఉపసంఘాల్ని నియమించే అధికారం యిచ్చారు.

వ్యక్తుల వ్యాపారం సాగనివ్వమని ప్రభుత్వము వారన్నారు గనుక ఆపరేటర్లు వంటనే కోఆపరేటివ్ సొసైటీలు లిమిటెడ్ కంపెనీలు ఏర్పాటు చేసుకొని అందువల్ల కలిగే సహాయాలు పొందవలెను.

అధికలాభాల ఆర్డినెన్సు క్రింద కేసు

నుదరాసు, జులై 11: శ్రీ వి. వెంకటనారాయణరావు, శ్రీ వి. భాస్కరరావు అనువారు 23 జూను 24 వ తేదీని కాకినాడలో ఒక హోటలు అన్యాయంగా ఎక్కువ రేటు అడగగా వారి అలు గురీరు రూ. 5-2-0 అయి యుండగా రు. 7 లకు విక్రయించారనే నేరమునకై అధిక లాభాల ఆర్డినెన్సు క్రింద కాకినాడ అదనపు జిల్లా మేజిస్ట్రేటు 1-వ ముద్దాయికి రు. 700 2-వ ముద్దాయికి రు. 500 జరిమానా విధించి యుండెను. ముద్దాయిలు అపీలుచేయగా జిల్లా అదనపు సెషన్సు జడ్జి పై శిక్షను రద్దుచేసెను. క్రౌనువారు హైకోర్టులో అపీలుచేయగా న్యా॥ హాడెన్ గారు అపీలును అంగీకరించి 1-వ ముద్దాయికి రు. 250 2-వ ముద్దాయికి రు. 10 జరిమానా విధించారు.

గ్రంథాలయ ప్రవేశిక పరీక్ష

ఆంధ్రప్రదేశ గ్రంథాలయ సంఘ కార్యదర్శి [illegible] నాగభూషణంగారు ఇలా తెలుపుచున్నారు:

1945 [illegible] ఆంధ్ర గ్రంథాలయ సంఘ [illegible] ప్రవేశిక [illegible] 1, 4, 6, 8 [illegible] 2 [illegible] 3, 5, 7, [illegible] కృతార్థులైనారు.

'కాంగ్రెసుకు తోడ్పడుడు'

హిందూమహాసభాధ్యక్షునికి కార్యదర్శి సలహా

సిమ్లా, జులై 10: కాంగ్రెస్ మహాసభాధ్యక్షునికి తోడ్పడవలసినదని అ. భా. హిందూమహాసభ కార్యదర్శి శ్రీ మనోరంజన చౌదరీగారు తన్నభాధ్యక్షులు సర్ శ్యామప్రసాద ముఖర్జీగారికి సలహా యిచ్చుచున్నారు. 'ముస్లిమ్ లీగు సభ్యుల జాబితాను పంపి జిన్నాగారు నిరాకరించుటవల్ల ప్రతిష్టంభన మేర్పడినది. జిన్నాగారిని, ముస్లిమ్ లీగును సంతృప్తిపరచు ఉద్దేశ్యముతో బ్రిటిష్ ప్రభుత్వము వేవెల్ ప్లాను సందర్భమున హిందూమహాసభకు తీరని అన్యాయము చేసెను. ఐనప్పటికి జిన్నాగారు కేటాయించుటవల్ల వేవెల్ ప్రభువుకును, కాంగ్రెస్ పక్షమునకును చిక్కు లేర్పడుచున్నవి. ఈ కారణము చేత కాంగ్రెసు, హిందూమహాసభ ప్రతినిధులతో కూడిన క్రొత్త రాజప్రతినిధి కార్యనిర్వాహకవర్గ మేర్పడవలదు లక్షణాను హిందూమహాసభాధ్యక్షుడు భారతజాతీయ కాంగ్రెస్ మహాసభాధ్యక్షునికి సహకారము గావింపవలెనని సలహా నొసంగ సిద్ధముగావున్నాను. ముస్లిమ్ లీగు రంగము నుండి వైదొలగుట గనుక యిప్పుడు సహకారము గావింప వీలగును' అని ఒక ప్రకటనలో మనోరంజన చౌదరీగారు చెప్పుచున్నారు. (అ. ప్రె.)

హిందూసభా కార్యక్రమం

వేలెలు పథకాన్ని ప్రతిఘటించడమే

రాజమండ్రి, జులై 9: వేలెలు ప్రకటనలో నిరసనమానపు పద్ధతికి ప్రధానంగా ఆక్షేపిస్తున్నామని [illegible] మహాసభ అధ్యక్షులు శ్యామప్రసాద ముఖర్జీగారు [illegible] ఇక్కడ ఆంధ్ర పత్రిక విలేకరితో చెప్పారు. హిందూమహాసభకు దీన్ని ప్రతిరోధించడమే పని. అది ఎలాచేసేది కార్యసంఘంవారు త్వరలో ఆలోచిస్తారు.

పెదముత్తేవి

దివి తాలూకా కాంగ్రెసు సమితి కార్యవర్గం పెదముత్తేవిలో జులై 1 న కొప్పరాజు బడయ్యగారి అధ్యక్షతన సమావేశమైనది.

పెట్రోమల్షన్

PETROMULSION

పెట్రోలియంనూనె యెమల్షన్, హైపోఫాస్ ఫైటు ఆఫ్ కాల్షియం, సోడియంతో

మరియు

పెట్రోమల్షన్ గయాకోల్‌తో

PETROMULSION WITH GUAIACOL

- దిగువవాటికి అమోఘ చికిత్సలు-
  - దగ్గు
  - రొమ్ముపడిశము
  - జలుబు
  - న్యుమోనియా
  - ఇన్‌ఫ్లూయంజా
  - క్షయ
  - అశక్తి సంబంధమైన జబ్బులు వగైరాలు.

అన్ని అణువులు నిర్దుష్టముగా పనిచేయునట్లు కావించును.

మీ కెమిస్టు సప్లయి చేయలేకపోతే దిగువ అడ్రెసుకు వ్రాయుడు.

బెంగాల్ ఇమ్యూనిటీ కంపెనీ, లిమిటెడ్ :: కలకత్తా.

హబీబ్ బ్యాంక్ లిమిటెడ్.

హెడ్డాఫీసు : బొంబాయి.

ప్రకటన

బ్యాంక్ మద్రాసు బ్రాంచి 304, లింగిచెట్టి వీధియందు

14-7-45 శనివారమునాడు తెరువబడును.

అనుమతి పొందిన మూలధనము	రు 2,00,00,000 (రెండు కోట్లు)
జారీచేసి చందావేసిన మూలధనం	రు 1,00,00,000 (ఒక కోటి)
చెల్లించిన మూలధనము	రు 50,00,000 (ఏబది లక్షలు)
రిజర్వుఫండు	రు 3,00,000
డిపాజిట్లు 31-12-44 వరకు	రు 3,94,71,000

విదేశమారకముతోగూడ అన్నివిధములైన బ్యాంకింగు వ్యాపారములు నిర్వహింపబడును. HN/1.

క్రొత్తవుండి విరమించిన అనేకమంది మనుష్యులు ఇంక కొన్ని సంవత్సరములవరకు సంప్రాదించుటకు ప్రయత్నించుచు మనస్సునందును, ముఖమునందును భయమునుకదురు



నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్టులు.

కొద్దిమొత్తములను దాచుకొనుటకు గెడువారు రూ. 5 లకు ఒక సర్టిఫికెట్టును కొనవచ్చును లేక ఒక్కొక్కటి అ. 4, అ. 8, రూ. 1 చొప్పున నేషనల్ సేవింగ్సు స్టాంపులను కొనవచ్చును సర్టిఫికెట్టును, స్టాంపులను గవర్నమెంటు వారికి నియమింపబడిన అధికారముపొందిన ఏ ఏజెంటువద్దనైన లేక నేషనల్ సేవింగ్సు బ్యాంకులోనును, పోస్టాఫీసులలోను కొనగలరు.

★ ప్రతి రూ. 10 లు 12 సంవత్సరముల తర్వాత రూ. 15 లు అవుతుంది.
★ నూటికి 4½ వంతుల చొప్పున సాధారణ వడ్డీలభించును. దీనిమీద ఇన్‌కమ్ టాక్సులేదు.
★ మూడు సంవత్సరములైనతరువాత చేరినవడ్డీలో డబ్బును తీసుకొనవచ్చును. (రూ. 5 ల సర్టిఫికెట్టుకు 18 నెలలు.)

AAA 128

లేకుంటే మోసమే!

Dr. I. S. N., R. I. M. P.
జె. డబ్ల్యు జిపోవారి
గ్రైప్ టానిక్

డాక్టరుగారి ఫోటోను పరిశీలింపుడు లేకుంటే మోసమే. మా పేరు పెట్టి అమ్ముచున్నారట. వారిపై క్రమ చర్య తీసుకొనుచున్నాము.

పిల్లలకు స్త్రీలకు అద్వితీయగుణము గలిగి కీర్తిదాయకమయినది, మా గ్రైప్‌టానిక్.

అన్ని అంగళ్లలోను విక్రయించెదరు.

సోల్ ఏజెంట్సు:
వి. యస్. నారాయణ సన్సు
హెడ్ఆఫీసు: కాకినాడ.
సబ్‌కు సబ్ ఏజంట్సు: కేశవ రాం&కో,
336, తంబుచెట్టి స్ట్రీటు, మద్రాసు.



"సిమ్లాసభ జయప్రదం కావాలి"

భూలాభాయి సూచనలలో పొరబాటు

జాతీయ ప్రభుత్వావశ్యకతగూర్చి ప్రకాశంగారి ఉపన్యాసం

మదరాసు, జులై 12 "కాంగ్రెసు వారు మూడేళ్లు జైళ్లలో గ్రుడ్డి త్యాగంచేస్తే యిప్పటికి బ్రిటిషు వారికి హృదయ పరివర్తనం కల్గి, ఆధికారం ప్రజాప్రతినిధులకు మారుస్తున్నారు. తోటి దేశీయులు కొందరున్నవారేలు నయం. ఆయన చాల మర్యాదగ ఔదార్యంతో ప్రవర్తించి, కాంగ్రెసే ప్రజాప్రతినిధి సంస్థయని గుర్తించి, ఆజాదుతో రాయబారాలు నడుపుచున్నారు. సిమ్లా సభ తప్పక జయంకావాలి. 14, 15 తేదీలలో జాతీయప్రభుత్వ స్థాపనవార్త వినగలము." అని శ్రీ టంగుటూరి ప్రకాశం పంతులుగారు నిన్న సాయంకాలంగోఖలే హాలులో ఉపన్యసించుచు తెలిపిరి.

సభను ఆంధ్రకాంగ్రెసు అసెంబ్లీ వారు ఏర్పాటుచేసిరి. ముత్తురంగ మదల్యారు అధ్యక్షత వహించిరి. హాలంతయు నిండి క్రిక్కిరిసి యుండెను. వి. వి. గిరి, భక్తవత్సలం, తె. విశ్వనాథం, కల్లూరి సుబ్బరావు, కొన సుబ్బరావు, శంభుప్రసాదు, తెఖ. కన్నులుకాస్త్రు సున్నగు వారు పెక్కండ్రు ఆంధ్ర ఆరవ ప్రముఖులు సభకు విచ్చేసిరి. సూర్యకుమారి ప్రార్థనగీతంతో సభ ప్రారంభమయ్యెను.

కా. అసెంబ్లీ అధ్యక్షులను గుంటూరు నరసింహారావు గారు, రాష్ట్రాధ్యక్షులగు ప్రకాశంపంతులు గారికిస్వాగతమొసంగుచు వారి త్యాగంగూర్చి శ్లిష్టంగా ముచ్చటించిరి.

అధ్యక్షులు ముత్తురంగం మదల్యారు, ఆంధ్రకేసరి తాను జైయిలులో చిరకాలం ప్రక్కగదులలోనుండినియు, ప్రకాశంగారు అపుడు పురాణాలు చదవడమేగాని బయటి వ్యవహారాలు చర్చించుటలేదనియు చెప్పిరి. పెరోలుకై అర్జీపెట్టలేదు. జబ్బుపడలేదు. కడు ధైర్యంగా అన్ని కష్టాలు ఓర్చుట అతని స్వభావమని తెలిపిరి. ప్రభుత్వంవారు యిప్పటికైనా అందరిని విడుపక, కాంగ్రెసుపై నిషేధం తొలగించకుండుటవల్ల, వారికి పూర్తిగా మనసుమారలేదని తోచుచున్నదనిరి.

విద్యార్థి కాంగ్రెసు తరఫున రాముని మీనాక్షిగారును, చన్నపురి ఆంధ్ర హరిజన సంఘం తరఫున మేరాకరును ప్రకాశంగారికి స్వాగతపూర్వకంగా పూలమాలలు వేసిరి.

హృదయ పరివర్తనం

శ్రీ ప్రకాశంగారు, తాను అరవంనేర్చి పురాణాలు చదివినా, అధ్యక్షులవలె అరవంలో ఉపన్యసించలేనందుకు చింతిస్తున్నానని చెప్పి, ఇంగ్లీషులోనే ఒక గంట సేపు గడ్డికోపన్యాసమొసంగిరి. బొంబాయి అ. భా. కాం. సంఘమునందు ఆగస్టు తీర్మానాన్ని బలపరచినపుడు కాంగ్రెసు జపానుకి సహాయం చేయాలనిగాని, బ్రిటిషువారంటే పడకగాని సత్యాగ్రహోద్యమము తలపెట్టలేదు, బ్రిటిషువారిలో హృదయపరివర్తనం కలగాలని, యీ పని చేస్తున్నామని నే చెప్పియుంటిని. మూడేండ్లయినాక బ్రిటిషువారిలో అట్టి హృదయ పరివర్తనం కలిగి, వారిలోనుద్వారా యీ సూచనలుపంపి, కేంద్రమున అధికారం మారుస్తున్నందుకు, సంతోషింపవచ్చు. అధికారం మార్పువట్టణములలో వ్రాతల వల్లనే కానక్కరలేదు. వ్రాత చట్టాలు నిరుపయోగమని సహాయ నిరాకరణోద్యమం, ఉప్పుసత్యాగ్రహం చాటినవి. కనుక నమ్మవాన ఒక్క సూచే చాలును. ఈ అధికారం మార్పు, వీటోను గూర్చే క్రిప్సు సూచనలు విఫలమయినవి. క్రిప్సు పూర్తి అధికారంతో రాలేదు. కనుక ఆజాదు, నెహ్రూలు కోర్కెకు అంగీకరించలేకుండెను. నేడు వారిలో, మూడువారాలు ఇంగ్లాండులో అధికారులతో సంప్రదించి, పూర్తి అధికారంతో వచ్చి, వీటో అనవసరంగా అమలు జరపనని చెప్పి, అధికార బాధ్యత మారుస్తూ నంటున్నాడు. ఈ సూచనలు వారిలో ఒక్కరివి కావు. బ్రిటిషు మంత్రివర్గం పంపినవి. సాధారణంగా గబుగ మాట్లాడుచు అమెరికాకూడ, వీటో ఇండియా కనకూలంగానే ఉపయోగించి బరనని తెలిపియుండెను. కనుక నమ్మవచ్చు. బ్రిటిషువారిలో హృదయ పరివర్తనం కల్గినట్లే నేను నమ్ముచున్నాను. కనుకనే కిజెస్యా ఆర్డినెన్సులు భారతీయులకు నూగ్పుట కంగీకరించిరి గాంధిగారు జైయిలునుండి వచ్చినానన, దేశపరిపాలన (సివిలు) మాత్రం మాకిస్తే చాలన్నారు. వేవలు సూచనలలో అంతకన్న ఎక్కువే యిచ్చిరి. మిలిటరీ శాఖకూడ మార్చినా ఆశ్చర్యపడుటకు లేదు.

దేశాయి సూచనల లోపం

బుల్లాభాయి దేశాయి-లియాకతాలి ఖాను గార్ల సూచనలు వేవలు సూచనలు ఒక్కటేయని చాలమంది గ్రహించకపోవుచున్నారు. దేశాయి సూచనలు ఎట్టివి ఎక్కడా ప్రకటింపబడలేదు. కాని వాటి కన్న వేవెలు సూచనలే యెక్కువ గౌరవప్రదంగా వున్నాయి. దేశాయి గారు ఎందుగా జాతీయ ప్రభుత్వం హిందూ-ముస్లిము సరిసమాన సంఖ్యా ప్రతినిధులతో ఏర్పడిన దిమ్మట, రాజకీయ నిర్బంధితులు విడువ వచ్చని సూచించిరి. అంతకన్న అన్యాయం వేరొకటి గలదా. కాంగ్రెసు వర్కింగు కమిటీ సభ్యులు, యితర దేశనాయకులు జైయిళ్లలో మ్రగ్గుచుండ, వారులేనిగి దేశాయిగారు జాతీయ ప్రభుత్వం స్థాపిస్తారాట! అట్టిది జాతీయమైనదో దేశాయిగారికే తెలియాలి, దేవునికే తెలియాలి. (సిద్ధ, సిద్ధ-అని కేకలు) వేవెలు అట్లు చేయక, కాంగ్రెసే ప్రజా ప్రతినిధి సంస్థయని గుర్తెరిగి, తన ప్రకటనతోబాటు వెన్వెంటనే, టెలిగ్రాములపై వర్కింగు కమిటీ సభ్యులందరిని విడిపించెను. దేశాయిగారు, యిట్టి పొరబాటుచేసిరి. కనుకనే, వర్కింగు కమిటీ యెదుట 2½ గంటసంభాషణీ చెప్పుకొన వలసివచ్చెను. కాంగ్రెసు నాయకులను విడుదలచేయరాదని జిన్నా, రాయిగార్లు పదేపదే చెప్పుచుండిరి. తాము గిడ్డిపై కూర్చున్నాక విడుదల చేదామని దేశాయిగారనుకొనిరి. వేవెలుగారు అట్లుచేయక ముందే విడిచిరి. అంతేకాక తాను కాంగ్రెసు ప్రతినిధిని కాను, 'అజదును సభకు పిలువుమని గాంధి కోరగనే, వెంటనే వేవెలు అంగీకరించి చాలమర్యాదగ ప్రవర్తించెను. సిమ్లా సభలో ఆజదు మహా ఔదార్యంగా గంభీరంగా ప్రవర్తించుచున్నారు. ఆతడు 42 కోట్ల భారతీయుల తరఫున ప్రవర్తించుచున్నాడు. తనకు ఇంగ్లీషు బాగా వచ్చినా, దేశభాషకు ప్రాధాన్యతనిచ్చి వైస్రాయితో స్వభాషలో మాట్లాడి, ముస్లీమునిగాక హిందువను పంపిటు పంతుని తర్జుమాదారు నిగ తీసుకపోయెను. ఆజదు అగ్రకులపు, దేశభాష హిందీగా నిర్ణయించుటలోనే కాంగ్రెసుయొక్క ప్రజాప్రాతినిధ్య స్వరూపం స్పష్టమగుచున్నది. తానే ముస్లీములందరి ప్రతినిధినన్న జిన్నాకు సభలో ఆజదు ఎదురవగానే చాల కష్టమయ్యెను. ప్రపంచానికంతకు అతని బూటకం బయటపడింది.

ముస్లీము ప్రతినిధులయినవారిని తానే నియమించాలని జిన్నా కోరెను. కాని లీగేతరులిద్దరిని నియమించుటకంగీకరించుటలోనే, ముస్లీములందరి ప్రాతినిధ్యం లీగు వహించుటలేదని అంగీకరించినట్లయ్యెను. కనుక ఆతడొక మెట్టు దిగివచ్చెను. కార్యవర్గసభలోనుండి ప్రతి ఒక సభ్యుడును, భారతీయులందరి ప్రతినిధిగా నెంచబడవలెనుగాని, అతనే సంఘంవాడో ఆ సంఘానికి మాత్రమే ప్రతినిధిగా నెంచరాదు. అది రాజ్యాంగ నియమాలలో నొక ముఖ్యసూత్రం.

ప్రజాక్షోభ

గత మూడేండ్లలో ప్రజలు నానాకష్టాలు పడ్డారు. కోట్లకొలది డబ్బు రాయల సీమ కరువుకివెచ్చించేరు. ప్రభుత్వ మేతగిన సహాయంచేయగలదు. ఆప్రభుత్వాధికారం ప్రజాప్రతినిధుల వశమయితే ఎంతో మేలు చేయవచ్చు. వేవెలు ప్లాను అంగీకరింపబడి కేంద్రంలో ప్రభుత్వ మేర్పడితే, రాష్ట్రాలలో గూడ ఏర్పడవచ్చు. అపుడు సభలోచేరిన యువకులవంటి వారంతా ఎంతేని సేవచేయుట కవకాశముండును." అని ప్రకాశంగారు తెలిపిరి.

తరువాత సభలో కొందరు ప్రశ్నల నంధిజేయగా ప్రకాశంగారు జవాబులు చెప్పుచు "కాంగ్రెసులో ఒకానొక మిత్రునియొక్క ప్రస్తుత స్థానమేమని ఒక రడుగుచున్నారు. ప్రస్తుతం వర్కింగు కమిటీవారు కాంగ్రెసులోంచి వెళ్లిపోయిన వారిగూర్చి, ఉన్నవారిగూర్చి కూడ చర్చిస్తున్నారు. కనుక మనం ఆ విషయం తలపెట్టవద్దు" అనిరి.

ప్ర.—వేవెలు పథకం విఫలమయితే నో? జ:—వేవెలు అధికారం గలవాడు. అదను తెలుసుకుంటే దీన్ని విఫలంచేయవచ్చు, యిష్టముంటే కొనసాగించవచ్చును. చెకగొడతాడని నేనడుగోను.

బ్రిటిషువారి హృదయ పరివర్తనం, పరిస్థితులు మారినందువల్ల వచ్చిందిగాని పశ్చాత్తాపంవల్లకాదు. నిజానికదంగా అయియుంటే మేలు కాదా యని ఒకరడుగ, వేవెలుగారి మాటలలో "క్షమించి మరిచిపోంది" అన్నమాటలు పశ్చాత్తాపంవల్ల వచ్చినవేనని, ప్రకాశంగారు తెలిపిరి.

దేశాయిగారిని విరోధులు నిందించడం భావ్యంకాదని ఒకరు సూచింపగా, దేశాయి లీగుకు మిత్రులయిన మంచివారేగాని, చాల గొప్ప పొరబాటు చేసినవారేగాని, స్నేహభావంతో అనుసరించినవారా లనుకి చూపకుంటే, నే చదివోయినాక ఎవరనికి చెప్పలేకనియు, ప్రకాశంగారనిరి. దేశాయి స్థానం ఎక్కడా ప్రకటింపబడలేదనియు. వారు సంప్రదింపుల స్థానమునకు జరిగి రాజీయ నిర్బంధితులు కనుక విడుదల కావాలన్నారనీ, కాని పట్టాభిగారి ప్రకటనవల్ల పత్రికల ద్వారా తనకు తెలిసిందనియు చెప్పిరి.

మదరాసు రేడియో

జూలై 14 శనివారం

(వి యు యం. 211 మీ.) ఉ॥ 8-30; మ॥ 2 30; యస్ కే సి. (మురళి) మ॥ 2-10 యస్. జీవా విత్తె మ॥ 3 0 టాకీపాటల రికార్డులు సా॥ 5-30 సా॥ 7-15 సరస్వతి రామసుబ్బర్ రా॥ 8.0 యం. యం. దండపాణిదేశికర్ రా॥ 10-0 రికార్డులు.

మదరాసు 2 ఉ॥ 7.40; మ॥ 2-5 తెలుగులో వార్తలు సా॥ 7.0 యుగాల గీతావళి సా॥ 7-15 గ్రామీయులకై తెలుగులోప్రసారం.

* *

తిరుచినాపల్లి రేడియో

సా॥ 5.0 యం యస్. నారాయణస్వామి అయ్యర్ సా॥ 6.0 సి. యస్. కృష్ణమూర్తి చెట్టియార్ రా॥ 8.0 మదరాసుతోపాటు రా॥ 10.0 రికార్డులు.

మదరాసు ధరలు

మదరాసు, జూలై 12:

వేరుసెనగ; (531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తా 'గిడ్డంగులు) ప్రొత్తరకం మెడినవప్పు డిలా ఆపీసువెల 66-0-0 66 8 0 వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌను గంధి) 1-కి చెక్కు రకం స్టాకులేదు ఎక్సుపెల్లర్ (సేల్స్‌టాక్సుతో నహా) రు. 160-0-0 163-0-0 పెంకాయనూనె 38 పౌనుగల డబ్బా 1-కి 21-0-9 కొబ్బరి కాయలు (సిలోనురకం) 1100-కి 130-0-0 150-0-0: రెండోరకం కొరడాచేరి 95-0-0: 105-0-0: ఆముదము (మిల్ డిలెవరి) ఎక్సు పెల్లరు పర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులుగంధి 195-0-0. దక్కెర: కాన్పూరు 52-6-1 53-0-4.

బంగారు: వెండి: నేటి మధ్యాహ్నం 1 గంటకు నవరను 1-కి (బిల్లరధర) 53 7-0 పెట్టి బంగారు తులం 78 0-0. పీనువెండి తులము 100-కి (రెడి) 138-4 0 తులం వెండి 1-కి 1-7-0

లండన్ వెండి మార్కెటు

లండన్, జూలై 11:

వెండి వ్యాపారం మందంగా నుంటూ అతి స్వల్పం వ్యాపారం జరిగెను నిన్నటి ధర నేటి ధర

హాజరు	25½	25⅝
వాయిదా	25½	25⅝

బంగారు

మన్నితమైన బంగారుకడ్డీలు టన్ను 1-కి

హాజరు	పౌ. 8-12 3	పౌ 8-12-3

లండన్ వేరుశనగ మార్కెటు

లండన్, జూలై 11.

వేరుసెనగలు కొలంబోండర్ పప్పు — ఇండియా, తూర్పుకోస్తా నరకు టన్ను 1 కి నామకం

నిన్నటిధర	నేటి ధర
పౌ. 31-5-0	పౌ. 31-5-0

పశ్చిమకోస్తా నరకు టన్ను 1 కి నామకం

పౌ. 31-5-0	పౌ 31-5-0

న్యూయార్కు దూదిమార్కెటు

న్యూయార్కు, జూలై 11

న్యూయార్కు దూది: జూలై 2 72 / 22.74 అక్టోబరు 23 00 / 23 00 డిసెంబరు 23 02 / 23.03 జనవరి 22 99 / 22 99 మార్చి 23 01 / 23.01 మే 23 00 / 23 00 జూలై 22.80 / 22.80 అక్టోబరు 22.20 / 22.20 డిసెంబరు 22.20 / 22.20.

మిడ్లింగ్ హాజరు	23 45
అక్టోబరు (గరిష్టధర)	23 11
కనిష్టధర)	23 00

అట్టోబరు వాయిదా ధరలు

నేటిప్రారంభం వెం	23 02
నిన్న ..	23 86
నేటి ముగింపు వెం	23.00
నిన్న ..	23 00

కావలెను

కన్నూలు జిల్లాలో, ఫీల్డు పబ్లిసిటీ ఆర్గనైజేషనుయొక్క జూనియర్ ఫిల్డర్ పదోగ్రేడులకు దరఖాస్తులు కావలెను. కనీసము విద్యా యోగ్యత ఎస్. ఎస్. ఎల్. సి. ప్యాసై, పబ్లిసిటీకు అగ్రహారమై వుండవలెను. ఇంకను హెచ్చు యోగ్యతలు కల వారికి ప్రాముఖ్య మియ్యబడును. గరము స్కేలు రు 30-3/2-45-2/2-55 న్నూ నలపరిశ్రమముగా రు 20/- ల వంకున ట్రావిలింగ అలవెన్సున్నూ యివ్వబడును. అనుమతించిన లేట్లలో హెచ్చు ధరల అలవెన్సు కూడ యివ్వబడును.

కర్నూలు 9-7-1945 } సి. హెచ్. రామమూర్తి, డిస్ట్రిక్టు ఆర్గనైజరు.

బిడ్డలను బొద్దుగా పెంచును సన్‌షైన్ గ్లాక్సో

SUNSHINE Glaxo

ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:
హెచ్. జే. ఫాస్టర్ అండ్ కో., లిమిటెడ్
బొంబాయి — కలకత్తా — మద్రాసు — లాహోరు.

దృఢమైన గట్టి తనమును తప్పక సేవయును చేయ తగినది....



అన్నివిధములైన మోటారు బండ్లకును యుద్ధమునకు మునుపు యుండిన అదే పనిచేయు సామర్థ్యమును ఈ కాలములోను పెట్రోలుకు మాఱుగ నమ్మకముతో చేయతగినది—సింప్సను ప్రొడ్యూసరు గ్యాసు ప్లాంటు.

ఏ యితర రకముకంటెగూడ యిపుడు సింప్సన్సు ప్లాంటులు యిండియాలో హెచ్చుగా వాడుకలో వున్నవి.

సింప్సన్ & కంపెని, లిమిటెడ్
మౌంట్ రోడ్డు, మదరాసు.

1840 లో స్థాపింపబడిన ఒక ఇండియా కర్మాగారము
సికందరాబాదు (డక్కన్) - బెంగుళూరు - ఉదకమండలము - తిరుచినాపల్లి.

దక్షిణ ఇండియాలో డిస్ట్రిబ్యూటర్లు:—

తంజావూరు మోటారు ట్రేడ్సు, తంజావూరు.
శ్రీరామ విలాస సర్వీసు లిమిటెడ్, మధుర.
ఎస్. ఎస్. మోటరు సర్వీసు, సేలం.
ది స్టాండర్డు ఆటో మొబైల్సు సప్లయి ఏజన్సీ, కన్నూరు.
శ్రీ కృష్ణా మోటారు & వర్కు నైసి గు వర్కు, విజయనగరము.

ఇండియా అంతటను డిస్ట్రిబ్యూటర్లు కలరు.

14-7-45 తేదీ శనివారం గొప్ప ప్రారంభము

వాల్మీకి

కేంద్రములు:
శ్రీ దర్గా కళామందిరము—బెజవాడ
జయ టాకీస్—రాజమండ్రి
మినర్వా టాకీస్—మచిలీపట్నం
న్యూ బాంబే టాకీస్—గుంటూరు
సత్యనారాయణ టాకీస్—కొనా

డైరెక్టర్
ఎల్లిస్ ఆర్ డంగన్
ఎం. ఎల్. పాండు

తారాగణం: కస్తూరి, సి. ఎస్. ఆర్. రామకృష్ణశాస్త్రి, బెల్లంకొండ, కుమారి, దాసరి కోటిరత్నం, తవమణిదేవి, బోర్ల త్రిపురసుందరి, మొదలైనవారు.

ఫేమస్ ఫిలిం సర్క్యూట్ రిలీజు

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, No 7 Thambu Chetty Street, G T, Madras